# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి/హైదరాబాద్ , సంపుటి : 01, సంచిక : 192, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) ఆదివారం - 22 - సెప్టెంబర్ - 2024


### ఐదేళ్లూ నిరభ్యంతరంగా ఈ మహాపాపం కొనసాగింది




- తిరుమల లడ్డూ వివాదంపై రమణ దీక్షితులు ఏమన్నారంటే..!
- తిరుమలలో ప్రసాదాల నాణ్యతపై గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడి
- కానీ తనది ఒంటరి పోరాటం అయిపోయిందని ఆవేదన

### చౌకబారు రాజకీయాలు..

రాహుల్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు..



- బీజేపీపై మండిపడిన ప్రియాంక గాంధీ
- ప్రధానికి ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసం, పెద్దల పట్ల గౌరవం ఉంటే ఈ లేఖకు ఆయనే స్వయంగా సమాధానం ఇచ్చేవారు

### భారత్‌లోనే కాదు, విదేశాల్లోనూ భారీ స్పందన

- మరో రెండు రోజుల్లో మోదీ అమెరికాలో పర్యటన
- అమెరికాలో మోదీ హిస్టారికల్ ఈవెంట్.. భారీగా జరుగుతున్న సన్నాహాలు
- మూడు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో భాగంగా మోదీ న్యూయార్క్‌లోని నసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియంలో ఈవెంట్‌కు హాజరు




## కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ శుభవార్త.. అక్టోబర్ 2 నుంచి ప్రక్రియ



హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందజేశారు. చాలా రోజుల నుంచి ప్రజలు కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణకు ముహూర్తం ఖరారు చేశారు. సచివాలయంలో జరిగిన సమావేశంలో కొత్త రేషన్ కార్డు దరఖాస్తుల అంశంపై రేవంత్ రెడ్డి చర్చించి కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులను అక్టోబర్ మొదటివారంలో తీసుకొని నెల చివరి వరకు అర్హుల జాబితాను ఫైనల్ చేసి కార్డులని లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. అయితే ఈ అంశంపైన త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మరోసారి సమీక్షించి విధి విధానాలు ఫైనల్ చేయడంతో పాటుగా ఎప్పటి వరకు రేషన్ కార్డులను జారీ చేయాలన్నది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీ గతంలోలా లేదు
# కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి లోపించింది

- అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్.. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ నడిపిస్తున్నారు
- తెలంగాణలో రుణ మాఫీ పేరుతో రైతులకు కాంగ్రెస్ టోకరా
- దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం రుణ మాఫీ కోసం తిరుగుతున్నది
- మోసపూరిత హామీలతో కాంగ్రెస్ రైతులను నిండా ముంచింది



వార్ధా: కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు ప్రధాని మోదీ. తెలంగాణ రైతుల్ని కాంగ్రెస్ మోసం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. తెలంగాణలో ఎన్నికల సమయంలో రైతుల రుణం మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ పెద్ద పెద్ద వాగ్ధానాలు చేసిందని, కానీ రాష్ట్రంలో పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత రైతుల్ని పట్టించుకోలేదని మోదీ తెలిపారు. తెలంగాణ రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. తెలంగాణ రైతుల్ని పట్టించుకునేవారే లేరని ఆయన అన్నారు. అత్యంత అవినీతికర పార్టీ కాంగ్రెస్ అని మోదీ సీరియస్ అయ్యారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ ఆ పార్టీని నడిపిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ రోజు చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి, మహాత్మా గాంధీ లాంటి వ్యక్తితో లింకున్న పార్టీ కాదు అని అన్నారు. పీఎం విశ్వకర్మ స్కీమ్‌కు ఏడాది పూర్తి అయిన సందర్భంగా మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ద్వేషమనే దెయ్యం ఎంటరైనట్లు ఆయన తెలిపారు. నేటి కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే శ్వాస లేదన్నారు. కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారని, రిజర్వేషన్ వ్యవస్థపై అమెరికాలో వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేతను స్వంత పార్టీ నాయకులే మిగతా..2లో

## హరియాణా కాంగ్రెస్ పార్టీదే..



ప్రతి మూడు స్థానాలకు రెండింటిలో బీజేపీకి ఓటమే

రాహుల్‌కు పెరుగుతున్న ఆదరణ

కేకే సర్వే కిరణ్ వెల్లడి

న్యూఢిల్లీ: ఏపీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందని.. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి 164 సీట్లు గెలుస్తుందని.. వైసీపీ 11 సీట్లకే పరిమితం అవుతుందని అత్యంత కచ్చితంగా చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచిన కేకే సర్వే అధినేత కిరణ్ కొండేటి హరియాణా ఎన్నికలపైనా తమ అంచనాలను వివరించారు. వచ్చే నెలలో జరుగనున్న హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో మిగతా..2లో

## తిరుమల లడ్డూ విషయంపై చంద్రబాబు ఇన్ని రోజులు ఎందుకు మాట్లాడలేదు




- వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరు...
- తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు చిన్న విషయం కాదు
- సజ్జల, విజయసాయిరెడ్డి కూడా వైసీపీలో ఉండరు
- జగన్ హయాం నాటి కాంట్రాక్టర్లే ఇప్పటికీ నెయ్యి సరఫరా చేస్తున్నారని షర్మిల

# ఓటుకు నోటు కేసు
# రేవంత్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట..

- బీఆర్ఎస్ నేతల పిటిషన్ ను తోసిపుచ్చిన కోర్టు
- కేసు విచారణను వేరే కోర్టుకు బదిలీ చేయాలంటూ జగదీశ్‌రెడ్డి పిటిషన్
- హైకోర్టును మార్చినా దర్యాప్తు సంస్థ అదే ఉంటుంది కదా అని సుప్రీం ప్రశ్న
- రేవంత్‌రెడ్డి దర్యాప్తును ప్రభావితం చేశారనడానికి ఆధారాలు లేవన్న న్యాయస్థానం
- అపోహలతోనే పిటిషన్ దాఖలు చేశారని పిటిషనర్‌కు మొట్టికాయలు



హైదరాబాద్: ఓటుకు నోటు కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఊరట లభించింది. కేసును వేరే కోర్టుకు బదిలీ చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. జగదీశ్‌రెడ్డి పిటిషన్ కేవలం అపోహలపై ఆధారపడి దాఖలైందని న్యాయస్థానం అభిప్రాయపడింది. విచారణను ప్రభావితం చేశారనేందుకు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. కాబట్టి ఈ దశలో పిటిషన్‌ను ఎంటర్‌టైన్ చేయడం కుదరదని తేల్చి చెప్పింది. ప్రతివాది రేవంత్‌రెడ్డి విచారణను ప్రభావితం చేస్తారనుకోవడం మిగతా..2లో

## 41 రోజుల తర్వాత ఆగిన కోల్‌కతా వైద్య విద్యార్థుల ఆందోళన



కోల్‌కతా వైద్య విద్యార్థుల ఆందోళన విరమణ.. కీలక ప్రకటన!

శనివారం నుంచి అత్యవసర సేవల్లో పాల్గొంటామని ప్రకటన

బెంగాల్ ప్రభుత్వంతో రెండు దఫాల చర్చల అనంతరం విద్యార్థుల నిర్ణయం

వైద్య విద్యార్థుల పలు డిమాండ్లను అంగీకరించిన బెంగాల్ సర్కార్

## చంద్రబాబుది 100 రోజుల పాలన కాదు..
# 100 రోజుల మోసం

### నెయ్యిలో జంతువుల కొవ్వు అనేది కట్టుకథ

- దశాబ్దాలుగా జరుగుతున్న పద్ధతుల్లోనే తిరుమలలో లడ్డూ తయారీ జరుగుతోంది
- ఒక ముఖ్యమంత్రి ఇలా అబద్ధాలు ఆడటం ధర్మామేనా అని విమర్శలు
- తిరుమల లడ్డూ వ్యవహారంపై మాజీ సీఎం జగన్ స్పందన



అమరావతి: దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన తిరుమల లడ్డూ వ్యవహారంపై ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందనేది ఒక కట్టు కథ అని కొట్టిపారేశారు. దశాబ్దాలుగా జరుగుతున్న పద్ధతుల్లోనే తిరుమలలో లడ్డూ తయారీ జరుగుతోందని అన్నారు. దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే మిగతా..2లో

## అది ఫోర్త్ సిటీ కాదు.. అది ఫోర్ బ్రదర్స్ సిటీ..



హైదరాబాద్ : ఫ్యూచర్ సిటీ.. ఫోర్త్ సిటీ పేరిట రేవంత్ సర్కార్ పేదల భూములపై కన్నేసింది. ఫోర్త్ సిటీ మాటున వేల ఎకరాలు గుంజుకునేందుకు కసరత్తు మొదలు పెట్టింది కాంగ్రెస్ సర్కార్. అడ్డగోలు అలైన్‌మెంట్‌తో.. పేదల అనుమతి లేకుండా వారి భూములను స్వాధీనం చేసుకునేందుకు రేవంత్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి తీరుపై బాధిత గ్రామాల ప్రజలు, రైతులు కన్నెర్ర జేస్తున్నారు. అయితే రంగారెడ్డి జిల్లా వెల్దండ, మాడ్గుల మండలాల్లోని కుందారం భూములపై అరాచకకాండ రాజ్యమేలుతున్నదని నమస్తే తెలంగాణ దినపత్రిక ఒక ప్రత్యేక కథనం ప్రచురించింది. ఈ కథనాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన మిగతా..2లో

### తిరుమల లడ్డూ వ్యవహారంపై
## సమగ్ర నివేదిక ఇవ్వండి...




తిరుపతి: తిరుమల శ్రీ వెంకటేశ్వరుడి దివ్య ప్రసాదం లడ్డూ తయారీలో స్వచ్ఛమైన నెయ్యి స్థానంలో, జంతువుల కొవ్వు కలిపిన కల్తీ నెయ్యి వాడుతున్నారని సీఎం చంద్రబాబు చేసిన ఆరోపణలతో రాజకీయంగా అగ్గి రాజుకుంది. టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం మొదలైంది. కల్తీ నెయ్యి ఆరోపణలపై వైసీపీ హైకోర్టును కూడా ఆశ్రయించింది. ఈ క్రమంలో, సీఎం చంద్రబాబు తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై మంత్రులు, అధికారులతో ఈ మధ్యాహ్నం సమీక్ష నిర్వహించారు. పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవోను ఆదేశించారు. నివేదిక ఇవ్వాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శ్రీవారి ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని అన్నారు.

## ఐదేళ్లూ నిరభ్యంతరంగా ఈ మహాపాపం కొనసాగింది

తిరుపతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదంపై టీటీడీ మాజీ ప్రధానార్చకులు రమణ దీక్షితులు స్పందించారు. తిరుమలలో ఏర్పాటు చేసిన ఓ మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తిరుమలలో ప్రసాదాల నాణ్యతపై గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లానని ఆయన పేర్కొన్నారు. గతంలో ఎన్నోసార్లు టీటీడీ ఛైర్మన్, ఈఓ దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. కానీ తనది ఒంటరి పోరాటం అయిపోయిందని వాపోయారు. తోటి అర్చకులెవరూ వారి వ్యక్తిగత కారణాల వల్ల ముందుకురాలేదని చెప్పారు. దీంతో గత ఐదు సంవత్సరాలు నిరభ్యంతరంగా ఈ మహాపాపం జరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నెయ్యి పరీక్షలకు సంబంధించిన ల్యాబ్ రిపోర్టులు చూశానని రమణ దీక్షితులు తెలిపారు. పవిత్రమైన ఆవు నెయ్యిని కల్తీ చేసి శ్రీవారి ప్రసాదాల్లో వినియోగించడం అపచారమని అన్నారు. పరిశుభ్రమైన ఆవు పాలతో తయారైన నెయ్యిలో కొవ్వు పదార్థాలు కలిసేందుకు వీలు లేదని చెప్పారు. తిరుమలను ప్రక్షాళన చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని గుర్తు చేశారు. దీనికోసం సీఎం ఎన్నో చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. కర్ణాటకలోని నందిని డెయిరీ నుంచి నెయ్యిని వినియోగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమని రమణదీక్షితులు చెప్పారు.

## చౌకబారు రాజకీయాలు..

ఢిల్లీ: లోక్ సభ పక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ సభ్యులు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోదీకి రెండు రోజుల క్రితం లేఖ రాసిన విషయం విదితమే. ఆ లేఖపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇంకో లేఖ రాశారు. అందులో రాహుల్‌ను విఫల నాయకుడిగా పేర్కొన్నారు. త్వరలో జరగనున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ తమ నాయకుడిని హైలెట్ చేయాలని ప్రయత్నిస్తోందని నడ్డా ఆక్షేపించారు. యువరాజు ఒత్తిడితో కాంగ్రెస్ 'కాపీ ఫేస్ట్' పార్టీగా మారిందంటూ ఖర్గేకు రాసిన లేఖలో జేపీ నడ్డా పేర్కొన్నారు. "ఖర్గే లేఖలో రాహుల్ సహా మీ నాయకుల అకృత్యాలను ఉద్దేశపూర్వకంగా మరిచిపోయినట్లు అనిపిస్తుంది. ఆ విషయాలను మీ దృష్టికి వివరంగా తీసుకురావాలని భావించా.. దేశంలోని పురాతన రాజకీయ పార్టీ ప్రస్తుతం యువరాజు రాహుల్ గాంధీ ఒత్తిడితో కాపీ పేస్ట్ పార్టీగా మారిపోవటం బాధాకరం"అని నడ్డా పేర్కొన్నారు.

చౌకబారు రాజకీయాలు..

ఈ లేఖపై ప్రియాంక గాంధీ మండిపడ్డారు. ఈ మేరకు ఆమె ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. "ప్రధాని మోదీకి ఖర్గే లేఖ రాశారు. ప్రధానికి ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసం, పెద్దల పట్ల గౌరవం ఉంటే ఈ లేఖకు ఆయనే స్వయంగా సమాధానం ఇచ్చేవారు. బదులుగా ఆయన జేపీ నడ్డా ద్వారా చౌకబారు ప్రత్యుత్తరం రాసి పంపారు. 82 ఏళ్ల సీనియర్ నేతను అగౌరవపర్చాల్సిన అవసరం ఏముంది. ప్రశ్నలు అడగడం, మాట్లాడటం ప్రజాస్వామ్యం సంప్రదాయం. సమాజంలో కూడా గౌరవం, మర్యాద వంటి విలువలకు ఎవరూ అతీతులు కాదు. ఖర్గే లేఖకు స్వయంగా సమాధానం ఇచ్చిఉంటే మోదీకి గౌరవంగా ఉండేది. ప్రజల దృష్టిలో ఆయన గౌరవం మరింత పెరిగేది. ప్రభుత్వంలో అత్యున్నత పదవుల్లో ఉన్న నాయకులు ఇలాంటి సంప్రదాయాలను తిరస్కరించడం విచారకరం" అని ప్రియాంక మండిపడ్డారు.

## తిరుమల లడ్డూ విషయంపై చంద్రబాబు ఇన్ని రోజులు ఎందుకు మాట్లాడలేదు

తిరుపతి: ముఖ్యమంత్రిగా తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మంచి పేరు సంపాదించుకున్నారని... జగన్ మాత్రం చెడ్డ పేరు తెచ్చుకున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. వైసీపీ విశ్వసనీయతను కోల్పోయిందని చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను జగన్ మోసం చేశారని విమర్శించారు. విశాఖలోని రుషికొండపై కూడా కబ్జాలు చేశారని మండిపడ్డారు. వైఎస్సార్ తో జగన్ కు ఏమాత్రం పోలిక లేదని అన్నారు. వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరని జోస్యం చెప్పారు. సజ్జల, విజయసాయిరెడ్డి కూడా ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేస్తారని అన్నారు. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వును వినియోగించడం చిన్న విషయం కాదని షర్మిల అన్నారు. జగన్ హయాంలో ఎంపిక చేసిన కాంట్రాక్టరే ఇప్పటికీ నెయ్యి సరఫరా చేస్తున్నారని చెప్పారు. జంతువుల కొవ్వుతో లడ్డూలు తయారు చేసి కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. ఇంత పెద్ద విషయాన్ని సీఎం చంద్రబాబు ఎందుకు లైట్ గా తీసుకున్నారని ప్రశ్నించారు. లడ్డూ నాణ్యతపై రిపోర్ట్ వచ్చి చాలా రోజులు అవుతున్నా... దానిపై చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదని అడిగారు. లడ్డూకు ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని ఆయన నిన్ననే చెప్పారని... ఈ విషయాన్ని ఇన్ని రోజులు చెప్పకుండా ఎందుకు ఆలస్యం చేశారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నివేదికను బయట పెట్టారా? అని నిలదీశారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇప్పుడు నివేదిక గురించి మాట్లారా? అని ప్రశ్నించారు. లడ్డూ అంశంపై సీబీఐ చేత దర్యాప్తు చేయించాలని షర్మిల డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై రాష్టర గవర్నర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## హరియాణా కాంగ్రెస్ పార్టీదే..

మొదటి పేజి తరువాయి

వచ్చే నెలలో జరుగనున్న హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని తెలిపారు. హస్తం పార్టీకి 100% విజయావకాశాలు ఉన్నాయని తమ సర్వేలో వెల్లడైనట్లు చెప్పారు. హరియాణా సహా రా బోయే మహారాష్ట్ర, జార?ండ్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీ వందకు వంద శాతం ఓడిపోతుందని స్పష్టం చేశారు. ఈ రాష్ట్రాలలో బీజేపీని మునిగిపోతున్న టైటానిక్‌గా అభివర్ణించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కిరణ్ గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. హరియాణాలో పోటీ చేసే ప్రతి మూడు స్థానాల్లో బీజేపీ రెండింటిలో ఓడిపోతుందని తెలిపారు. రైతులు, జాట్‌లు ఆ పార్టీపై వ్యతిరేకంగా ఉన్నారన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేకత కాంగ్రెసకు కలిసి రానుందని వివరించారు. హరియాణాలో కాంగ్రెసతో పొత్తు పెట్టుకోకపోవడం ఆమ్‌ఆద్మీ పార్టీకి నష్టం చేకూర్చనుందని తెలిపారు. దేశవ్యాప్తంగా రాహుల్‌కు ప్రజాదరణ రోజురోజుకు పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు.. హరియాణాలో బీజేపీ, కాంగ్రెస్ నేతలకు రెబల్ అభ్యర్థులు గుబులు రేపుతున్నారు. టికెట్ దక్కకపో వడంతో పలువురు ప్రముఖులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగుతున్నారు.

## ఓటుకు నోటు కేసు రేవంత్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట..

మొదటి పేజి తరువాయి

అపోహ మాత్రమేనని, అందుకు ఎలాంటి ఆధారాలు లేవని ధర్మాసనం పేర్కొంది. ఒకవేళ భవిష్యత్తులో కనుక అలాంటి పరిస్థితి వస్తే పిటిషనర్ తమను ఆశ్రయించవచ్చని పేర్కొంది. అలాగే, కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌రెడ్డిని ఆదేశించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో ప్రాసిక్యూట్ చేయాలన్న అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హోంమంత్రిగానూ ఉన్నారని, ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఏసీబీ కూడా ఆయన పరిధిలోనే ఉంటుందన్న బీఆర్ఎస్ నేతల తరపు న్యాయవాదులు వాదించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందిస్తూ హైకోర్టును మార్చినా దర్యాప్తు సంస్థ అదే ఉంటుంది కదా? అని ప్రశ్నించింది.

## 41 రోజుల తర్వాత ఆగిన కోల్‌కతా వైద్య విద్యార్థుల ఆందోళన

కోల్‌కతా : కోల్‌కతా ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. ఈ సంఘటనకు సంబంధించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టిన ఆర్‌జీ కర్ వైద్య విద్యార్థులు 41 రోజుల తర్వాత ఆందోళన విరమించారు. రేపటి (శనివారం) నుంచి అత్యవసర సేవల్లో పాల్గొంటామని తెలిపారు. బెంగాల్ ప్రభుత్వంతో రెండు దఫాల చర్చల అనంతరం వైద్య విద్యార్థులు ఈ నిర్ణయం తీసుకున్నారు. సీఎం మమతా బెనర్జీతో వారి చర్చలు సఫలం కావడంతో విద్యార్థులు నిరసనలను విరమిస్తున్నట్లు ప్రకటించారు. వారి పలు డిమాండ్లకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీనిలో భాగంగా కోల్‌కతా నగర పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్‌ను తప్పించి ఆయన స్థానంలో మనోజ్ కుమార్ వర్మకు బాధ్యతలు అప్పగించారు. అలాగే మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కౌస్తవ్ నాయక్, హెల్త్ సర్వీస్ డైరెక్టర్ దేవాశిష్ హల్దేర్‌లను వారి పోస్టుల నుంచి తొలగించడం జరిగింది. ఇక వైద్య విద్యార్థులు రెండో దఫాగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో బుధవారం భేటీ అయ్యారు. అనంతరం తమ ఆందోళన విరమణ ప్రకటన చేశారు. "మా నిరసన విరమిస్తున్నాం. ఈ కేసును త్వరగా విచారించాలని కోరుతూ గురువారం మధ్యాహ్నం సీబీఐ ఆఫీస్‌కు ర్యాలీ చేపడుతున్నాం. వరదల కారణంగా ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. రోగులకు వైద్య సేవలు అందించడానికి శనివారం నుంచి విధుల్లో చేరాలని నిర్ణయించుకున్నాం. అత్యవసర సేవల్లో పాల్గొంటాం. అయితే, కోల్‌కతాలోని అన్ని మెడికల్ కాలేజీల వద్ద ధర్నా మంచాస్ అలాగే కొనసాగుతాయి" అని ఓ డాక్టర్ చెప్పుకొచ్చారు.

## జమిలి ఎన్నికల నిర్వహణకు కమిటీ

న్యూఢిల్లీ: 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రనిచేస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. జమిలి ఎన్నికలు నిర్వహించాల ని నిర్ణయించడం స్వాగతించదగిన పరిణామమన్నారు. జమిలి ఎన్నికల విషయంలో కేబినెట్ నిర్ణయంపై దేశవ్యాప్తంగా చర్చకు ప్రోత్సహించడం, జమిలి ఎన్నికల నిర్వహణ అమలు కోసం కేంద్రం ఓ కమిటీని కూడా ఏర్పాటు చేస్తుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్న పార్టీలు కూడా త్వరలోనే దీనికి సహకరిస్తాయనే విశ్వాసం తనకుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఐదేళ్లపాటు ఏదో ఒకచోట ఎన్నికలు జరుగుతున్నందున.. కోడ్ అమల్లో ఉండటం తద్వారా విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేక ప్రభుత్వ నిర్ణయాలకు ఆటంకంగా మారాయన్నారు. కొన్నిసార్లు ప్రభుత్వాలు సాధారణ నిర్ణయాలు కూడా తీసుకోలేని పరిస్థితి ఉందని గుర్తు చేశారు. ఎన్నికల ర్యాలీలు, బహిరంగ సభల కారణంగా.. ధ్వని కాలుష్యం, ట్రాఫిక్ జామ్‌ల కారణంగా ప్రజ లకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడం కారణంగా అవుతున్న ఖర్చు రూ.4,500 కోట్ల పైమాటేనన్నారు. జమి లి ఎన్నికల ద్వారా జాతీయ అంశాలతోపాటుగా, ప్రాంతీయ సమస్యలపైనా సమానస్థాయిలో చర్చ జరుగుతుందని తెలిపారు. వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడంతో ఓటర్లలో ఎన్నికల ప్రక్రియ పట్ల నిరాసక్తత పెరిగి.. ఓటరుశాతం తగ్గటం స్పష్టంగా కనబడుతోందన్నారు. దీనికి జమిలి ఎన్నికలు ఓ పరిష్కారాన్ని చూపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికల కారణంగా, దేశంలో ద్రవ్యోల్బణంలో 1.1% తగ్గుతుందని రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ పేర్కొందన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గతంలోలా లేదు..కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి లోపించింది

మొదటి పేజి తరువాయి

అమెరికాలో వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేతను స్వంత పార్టీ నాయకులే తప్పుపడుతున్నారని ఆరోపించారు. అవినీతమమైన పార్టీ ఏదైనా ఉందంటే, అది కాంగ్రెస్ పార్టీనే అని, ఆ పార్టీ కుటుంబీకులే .. అత్యంత అవినీతిపరులని మోదీ విమర్శించారు. గణపతి పూజను కూడా కాంగ్రెస్ పార్టీ ద్వేషిస్తుందన్నారు. గణపతి పూజకు వెళ్తే కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. కర్నాటకలో గణపతి బప్పను చెరశాలలో వేశారని, ఓ విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో పెట్టారని ఆయన పేర్కొన్నారు. గణపతి బప్పకు జరిగిన అవమానంపై మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు మాట్లాడడం లేదని, వాళ్లు తమ నోటిని కట్టేసుకున్నరాన్నారు.

మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, మోసాలు.. అబద్దాలు.. కాంగ్రెస్ పార్టీలో ఉన్నాయని, మహా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయాలు, అవినీతి కోసం కాంగ్రెస్ పార్టీ రైతుల్ని వాడుకున్నట్లు ఆరోపించారు. రైతుల్ని నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీకి మరో ఛాన్సు ఇవ్వకూడదని మోదీ అన్నారు. తెలంగాణలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల ఎదుగుదలను కాంగ్రెస్ అడ్డుకున్నదని, ఈ కులాలను తొక్కిపెట్టిన కాంగ్రెస్‌ను పారద్రోలాలన్నారు. లబ్ధిదారులు కేవలం కార్మికులే కాకూడదని, వాళ్లు ఔత్సాహిక వ్యాపారవేత్తలు కావాలన్నారు. టెక్స్‌టైల్ మార్కెట్‌ను ప్రపంచ వ్యాప్తం చేయాలన్న దీక్ష తమ ప్రభుత్వంలో ఉన్నట్లు చెప్పారు. భారతీయ సంప్రదాయ నైపుణ్యాన్ని దెబ్బీయాలని బ్రిటీష్ పాలకులు కుట్ర పన్నారని, కానీ మహాత్మా గాంధీ గ్రామీణ సంప్రదాయ స్కిల్స్‌కు ఊతం ఇచ్చారని, కానీ స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని పాలించినవాళ్లు విశ్వకర్మ వర్గీయులను విస్మరించినట్లు ప్రధాని మోదీ ఆరోపించారు. దీంతో ఆ రంగం కుదేలైందన్నారు. విశ్వకర్మ స్కీమ్‌తో గత ఏడాదిలో 20 లక్షల మంది లబ్ధి పొందారని, మరో 8 లక్షల మంది వివిధ స్కిల్స్‌లో శిక్షణ పొందినట్లు చెప్పారు. విశ్వకర్మ యోజన కేవలం ప్రభుత్వ పథకం కాదు అని, వేల సంవత్సరాల నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి వాడుకోవాలన్నారు.

తెలంగాణలో రుణ మాఫీ పేరుతో రైతులకు కాంగ్రెస్ టోకరా



కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసపూరిత హామీలు, అసత్యాలేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తెలంగాణలో రైతు రుణాలను మాఫీ చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులను మోసం చేసిందని చెప్పారు. దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం రుణ మాఫీ కోసం తిరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ రైతులను నిండా ముంచిందని దుయ్యబట్టారు. మహారాష్ట్రలోని వార్ధాలో శుక్రవారం ఓ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇవాళ గతంలోలా లేదని అన్నారు. ఇవాళ కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి లోపించిందని అన్నారు. విదేశీ గడ్డపై కాంగ్రెస్ నేతలు వాడుతున్న భాషను చూస్తే బాధేస్తోందని చెప్పారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం, దేశ సంస్కృతిని అవమానపరచడం వంటి దేశ వ్యతిరేక అజెండాతో ముందుకెళు తున్నారని ఆరోపించారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ వంటి వారితో ఇవాళ కాంగ్రెస్ పార్టీ నడుస్తున్నదని అన్నారు. ఇవాళ దేశంలో అత్యంత అవినీతి, నిజాయితీ లేని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని మండిపడ్డారు. దేశంలో అత్యంత అవినీతి కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజ కుటుంబమేనని ప్రధాని మోదీ ఆరోపించారు. అవినీతి, కుంభకోణాల్లో కాంగ్రెస్ పార్టీని మించిన వారెవరూ లేరని ప్రధాని ఎద్దేవా చేశారు.

# యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పనకు తోడ్పడండి

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రముఖ కంపెనీలతో పాటు పారిశ్రామికవేత్తలు తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో భాగస్వామ్యం కావాలని, యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పించేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఈ యూనివర్సిటీని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. సీఎం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, యూనివర్సిటీ బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రా, బోర్డు సభ్యులు, పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున యూనివర్సిటీకి 150 ఎకరాల స్థలంతో పాటు రూ.100 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణకు, కార్పస్ ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. ఇకపై యూనివర్సిటీ బాధ్యతను బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రాకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఆయన స్కిల్స్ యూనివర్సిటీకి బ్రాండ్ ఇమేజీని తీసుకువస్తారనే నమ్మకం ఉందన్నారు. తమ ప్రభుత్వం ఇప్పటి నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై దృష్టి సారిస్తుందని తెలిపారు. దాదాపు 200 ఎకరాల్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పి, 2028 ఒలింపిక్స్‌లో ఇండియాకు గోల్డ్ మెడల్ తీసుకురావాలనే లక్ష్యంతో క్రీడాకారులకు శిక్షణ అందిస్తుందని చెప్పారు.

### పట్టాలు ముఖ్యం కాదు.. నైపుణ్యం కావాలి

డిగ్రీ, పీజీ పట్టాలు ఉంటే సరిపోదని, ఏటేటా లక్షలాది మంది యువకులు డిగ్రీలు, పీజీలు, ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నప్పటికీ, అందరూ ఉద్యోగాలు సాధించలేక పోతున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన లక్షలాది మంది యువకులు ఒక



ఉద్యోగం ఇప్పించమని తన వద్దకు వస్తున్నారంటూ తనకు ఎదురైన కొన్ని అనుభవాలను వివరించారు. ఇదే సమయంలో పరిశ్రమలు మానవ వనరుల కొరతను ఎదుర్కొంటున్నాయని చెప్పారు. ఈ అంతరాన్ని తొలిగించేందుకు స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పాలని, తద్వారా యువత ఉపాధికి ఢోకా ఉండదని భావించినట్లు తెలిపారు.

### ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్: శ్రీధర్‌బాబు

స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించి పలు కీలక అంశాలను మంత్రి శ్రీధర్‌బాబు పారిశ్రామికవేత్తలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకుందని అన్నారు. ఇందులో భాగంగా కొత్తగా ఫ్యూచర్ సిటీని నెలకొల్పుతోందని, ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని చెప్పారు.

ముఖ్యమంత్రి స్వీయ ఆలోచనతో త్వరలోనే స్కిల్ యూనివర్సిటీ లో కొత్త కోర్సులు ప్రారంభమవటం ఆనందంగా ఉందన్నారు.

### సీఎం ఆలోచనలో దార్శనికత ఉంది ఆనంద్ మహీంద్రా

తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచన గొప్పదని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ప్రభుత్వాలు సబ్సిడీలు, ఆకర్షణీయమైన పథకాలకు ఎక్కువగా ప్రాధాన్యమిస్తాయని, కానీ యువతను నిపుణులుగా తీర్చిదిద్దాలని భావించడంలో దార్శనికత ఉందని అన్నారు. అతి పెద్ద యూఎస్ కాన్సులేట్ తెలంగాణలో ఉందని, ఇక్కడి నుంచే అమెరికాకు ఎక్కువ మంది వెళుతున్నారని తెలిపారు. కాగా యూనివర్సిటీలో వచ్చే నెల దసరా పండుగ తర్వాత కోర్సులు ప్రారంభించనున్నట్లు బోర్డు తెలిపింది. ఈ సమావేశంలో బోర్డు కో చైర్మన్ శ్రీని రాజు, సభ్యులు పి.దేవయ్య, సుచిత్రా ఎల్లా, సతీష్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బోర్డు సభ్యులు మనీష్ సభర్వాల్, సంజీవ్ బిక్చందానీ, ఎంఎం మురుగప్పన్, డాక్టర్ కేపీ కృష్ణన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# భారత్‌లోనే కాదు, విదేశాల్లోనూ భారీ స్పందన

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమాలకు భారత్‌లోనే కాదు, విదేశాల్లోనూ భారీ స్పందన లభిస్తుంది. మోదీని కలవడానికి ఎన్నారైలు భారీగా తరలివస్తారు. మరో రెండు రోజుల్లో మోదీ అమెరికాలో పర్యటించనున్నారు. మూడు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో భాగంగా మోదీ న్యూయార్క్‌లోని నసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియంలో ఈవెంట్‌కు హాజరుకానున్నారు. ఆ ఈవెంట్‌కు సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. స్టేజ్ కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ వెన్యూ న్యూయార్క్‌లోని లాంగ్ ఐలాండ్‌లో ఉంది. ప్రధాని సెప్టెంబర్ 22న ఇక్కడే వేలాది మంది ఎన్నారైలతో ఇంటరాక్ట్ అవుతారు. ప్రధాని మోదీ యూఎస్ ట్రిప్ సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు సాగుతుంది. ఈ సమయంలో ఆయన క్వాడ్ సమ్మిట్‌లో పాల్గొంటారు. న్యూయార్క్‌లో జరిగే యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్ 'లో కూడా ప్రసంగించనున్నారు. ఈ వెన్యూకు సంబంధించి ఇన్‌సైడ్ విజువల్స్ కూడా వైరల్ అయ్యాయి.

కొలీజియంలో బిగ్ ఈవెంట్

న్యూయార్క్‌లో జరిగే బిగ్ కమ్యూనిటీ ఈవెంట్‌లో ప్రవాస భారతీయులు ప్రధానమంత్రిని కలిసే అవకాశం ఉంటుంది. సెప్టెంబర్ 22న జరిగే ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు 24,000 మంది భారతీయ- అమెరికన్లు నమోదు చేసుకున్నారని స్థానిక మీడియా నివేదికలు చెబుతున్నాయి. నాసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియంలో 15,000 మంది కూర్చోవచ్చు. ఈ ఈవెంట్ పేరు 'మోదీ - యూఎస్: ప్రోగ్రెస్ టుగెదర్.' ఇండియన్-అమెరికన్



సమాజంలోని విభిన్న వర్గాల వారు సాధించిన విజయాలను ఈ కార్యక్రమం గొప్పగా సెలబ్రేట్ చేస్తారు. ఇందులో భారతీయ కళలు, సంస్కృతిని తెలిపేలా ఇండియన్-అమెరికన్ ప్రముఖులు మ్యూజిక్, డ్యాన్స్ ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ప్రముఖ ఎన్నారైలు అతిథులుగా విచ్చేయనున్నారు.

వీలైనంత ఎక్కువ మందికి ఆతిథ్యం

ఈ కార్యక్రమానికి కనీసం 42 రాష్ట్రాల నుంచి భారతీయ అమెరికన్లు హాజరుకానున్నారు. ముఖ్యంగా ట్రై-స్టేట్ ఏరియా నుంచి మంచి స్పందన కనిపిస్తోంది. ఒక ఆర్గనైజర్ మాట్లాడుతూ, 'ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో సాధ్యమైనంత వరకు ఎక్కువ మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం.' అన్నారు. మోదీ పర్యటన సందర్భంగా ఆయనను కలవడానికి చాలా మంది భారతీయ ప్రవాసులు ఉత్సాహంగా ఉన్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు భారతదేశంలో ఆయన నాయకత్వాన్ని కొనియాడారు.

అందరిలోనూ ఉత్సాహం

అమెరికాలోని భారతీయ ప్రవాసుల సభ్యుడు ప్రకాష్ శాంతిలాల్ పటేల్ మాట్లాడుతూ, 'మోదీని కలవడానికి మేం చాలా సంతోషిస్తున్నాం. మోదీ అత్యుత్తమ ప్రధాన మంత్రుల్లో ఒకరు. ఆయన ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందారు. గుజరాతీ కమ్యూనిటీకి చెందిన దాదాపు 5,000- 10,000 మంది ప్రజలు ఆయన్ను కలుస్తారు. మాకు అవకాశం దొరికితే అతనితో మాట్లాడాలని ఆశిస్తున్నాం.' అని అన్నారు. ఎన్నారై బాలుడు ఆరవ్ వర్మ మాట్లాడుతూ, 'ప్రధాని మోదీని చూడటానికి నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను. దేశానికి ఎన్నో మంచి పనులు చేశారు. నాకు ఇష్టమైన నాయకుల్లో మోదీ ఒకరు.' అని పేర్కొన్నాడు. 2019లో టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లోని ఎన్‌ఆర్‌జిఐ స్టేడియంలో 'హౌడీ మోదీ' అనే కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఆయనతో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా చేరారు. ఈ ఏడాది అమెరికా పర్యటన కూడా నవంబర్‌లో అధ్యక్ష ఎన్నికలకు కొన్ని వారాల ముందు జరగడం విశేషం.

## అది ఫోర్త్ సిటీ కాదు.. అది ఫోర్ బ్రదర్స్ సిటీ..

మొదటి పేజి తరువాయి



ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. అది ఫోర్త్ సిటీ కాదు.. అది ఫోర్ బ్రదర్స్ సిటీ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రియల్ ఎస్టేట్ మాఫియా అనే హ్యాష్ ట్యాగ్ జతపరిచారు కేటీఆర్. మారిన ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌తో లబ్ధి పొందేందుకు వీలుగా 400 ఎకరాలను చెరపట్టడమే లక్ష్యంగా దళారీ దందా సాగుతున్నది. ఓ కీలకనేత సోదరులు, సంబంధీకులూ వీరిలో ఉన్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. 'భూములిస్తారా.. మేమే లాక్కోవాల్నా' అని రైతులను బెదిరించి ఇప్పటికే అడ్డికి పావుసేరుగా వంద ఎకరాలు కొనేశారు. 'కబ్జా స్వాధీనపత్రం' అంటూ ప్రపంచంలో ఎక్కడా లేని పత్రాలపై సంతకాలు చేయించుకుని ప్రైవేటు ఒప్పందాలు చేసుకుంటున్నారు. నయీం అనుచరులను దింపి మాట వినని రైతులను బెదిరిస్తున్నారు. అజలాపురం నుంచి కుందారం తండా దాక ఇదే భయానక వాతావరణం! కుందారం భూములపై కన్నేసిన 'బిగ్-బ్రదర్స్' వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఇందులో భాగంగానే ఒకవైపు ట్రిపుల్-ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌లో మార్పు చేశారు. దీంతోపాటు ఆమనగల్-రావిర్యాల గ్రీన్‌ఫీల్డ్ 300 ఫీట్ల రహదారిని కూడా దీనికి సమీపంలోనే ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో మరోవైపు కొందరు వ్యక్తులను రంగంలోకి దించి పెద్దఎత్తున భూములను కొనుగోలు చేస్తున్నారు. ఇందులోనే నయీం అనుచరులు కీలకపాత్ర పోషిస్తున్నట్టు గ్రామస్తులు కొందరు తెలిపారు. ముఖ్యంగా ఓఆర్‌సీ, పాసు పుస్తకాలు లేకుండా కబ్జాలో ఉన్న రైతులను ముందుగా టార్గెట్ చేశారు. 'ఎలాగూ మీకు డాక్యుమెంట్లు లేవు ఎంతోకొంతకు అమ్ముకుంటే ఇప్పుడు పైసలొస్తయి. లేదంటే భూమి నుంచి వెళ్లగొడ్తరు. మేం ఎలాగోలా సీసీఎల్‌ఏలో రికార్డుల్లో నమోదు చేసుకుంటాం' అని చెప్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. భూములియ్యబోమని మొండికేసినవారిని బెదిరిస్తున్నారు. వాస్తవానికి ఇక్కడ ఎకరా రూ.30 లక్షల నుంచి 40 లక్షల వరకు ధర పలుకుతుండగా%% కేవలం రూ.3-4 లక్షలకే కొనుగోలు చేసుకొని, ప్రైవేటు ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఆపై ఓఆర్‌సీ ఉండి, భూమిపై ఉన్న వారిని కూడా బెదిరిస్తున్నారు. రికార్డుల్లో తక్కువ ఉండి, కబ్జాలో ఎక్కువ ఉన్నందున మొత్తానికి ఒక రేటు నిర్ధారించి కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటివరకు సుమారు వందెకరాలకు పైగా భూమిని ఇలా కొనుగోలు చేసినట్టు సమాచారం. అయితే ఓఆర్‌సీ ఉండి పాసు పుస్తకాలు లేకుండా, కబ్జా మీద లేనివారు ఇప్పుడు వీరిచుట్టూ తిరుగుతున్నారు. మాకు ఓఆర్‌సీ ఉంది.. పైసలు మాకియ్యాలి అంటూ వేడుకున్నా కనికరించడంలేదని కొందరు రైతులు 'నమస్తే తెలంగాణ'తో ఆవేదన వ్యక్తంచేశారు.

## చంద్రబాబుది 100 రోజుల పాలన కాదు.. 100 రోజుల మోసం

మొదటి పేజి తరువాయి



దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే దుర్మార్గమైన మనస్తత్వం చంద్రబాబుది అని విమర్శించారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా? అని ఆయన ప్రశ్నించారు. ప్రతి 6 నెలలకు ఒకసారి నెయ్యి సరఫరా కోసం టెండర్లు పిలుస్తారని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే నెయ్యి శాంపిల్స్ తీసుకున్నారని, జులై 23న రిపోర్ట్ వస్తే ఇప్పుడు చంద్రబాబు మాట్లాడడం విడ్డూరం అని మండిపడ్డారు. ఎప్పటిలాగా ఒకే విధానంలో లడ్డూ తయారీ సామగ్రి కొనుగోలు ప్రక్రియ జరుగుతోందని చెప్పారు. నెయ్యి నాణ్యత నిర్ధారణ పరీక్ష విధానాలను ఎవరూ మార్చలేదని, ఇంత దుర్మార్గమైన పని ఎవరైనా చేయగలరా అని అన్నారు. ఒక సీఎం ఇలా అబద్ధాలు ఆడటం ధర్మామేనా అని జగన్ మండిపడ్డారు. జులై 17న ఎన్‌డీడీబీకి నెయ్యి శాంపిల్స్ పంపించారని, జులై 23న రిజెక్ట్ చేస్తే చంద్రబాబు ఇప్పటివరకు ఏం చేశారు?. ఎందుకు బయటకు చెప్పలేదని ప్రశ్నించారు. జరగనిది జరిగినట్టు చంద్రబాబు చెబుతున్నారని జగన్ పేర్కొన్నారు. నెయ్యి తీసుకొచ్చే ప్రతి ట్యాంకర్ సర్టిఫికెట్ తీసుకోవాలని, ప్రతి ట్యాంక్ శాంపిల్లను మూడుసార్లు టెస్ట్ చేస్తారని వివరించారు. అబద్ధాలను ప్రచారం చేయడం ద్వారా తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్నారని వైఎస్ జగన్ అన్నారు. మన తిరుమలను మనమే తక్కువ చేసుకుంటున్నామని అన్నారు. లడ్డూ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీకి, సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాస్తానని అన్నారు. 100 రోజుల పాలనపై ప్రజల దృష్టి మళ్లించడానికే ఈ వ్యవహారం అని అన్నారు.

కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనపై మండిపాటు

మరోవైపు సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనపై జగన్ విమర్శలు గుప్పించారు. చంద్రబాబు వంద రోజుల పాలన అంతా మోసమేనని వ్యాఖ్యానించారు. "సూపర్ సిక్స్ లేదు... సెవెనూ లేదు. వ్యవస్థలన్నీ తిరోగమనంలో ఉన్నాయి. గోరు ముద్ద గాలికి ఎగిరిపోయింది. ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటివరకు వసతి దీవెన, విద్యా దీవెన కూడా ఇవ్వలేదు. 108, 104 ఉద్యోగులకు ఇప్పటివరకు జీతాలు ఇవ్వలేదు. డైవర్షన్ పాలిటిక్స్‌లో చంద్రబాబు దిట్ట. వరదలు వస్తాయని అప్రమత్తత ఉన్నా రివ్యూ చేయలేదు" అని జగన్ ఆరోపించారు.

## రాజమండ్రి శరన్నవరాత్రి మహోత్సవాలు బారీ ఏర్పాట్లు

### దేవీ చౌక్ లో అక్టోబరు మూడు నుంచీ దసరా ఉత్సవాలు ప్రారంభం. పోస్టర్ ను ఆవిష్కరించిన శ్రీదేవి ఉత్సవ కమిటీ ప్రతినిధులు




రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) :దేవీ చౌక్ లో శరన్నవరాత్రి మహోత్సవాల పోస్టర్ ను శ్రీదేవి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బత్తుల రాజరాజేశ్వరరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 2వ తేదీన అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి ఉత్సవాలు ప్రారంభిస్తామన్నారు. 6 న దంపతుల పూజ, 20న అన్నదాన కార్యక్రమం జరుపుతామన్నారు. తొలిరోజున అమ్మవారు శ్రీ స్వర్ణకవచ కనకదుర్గా దేవీ గా అమ్మవారు దర్శనమిస్తారు. రెండవరోజు గాయిత్రీదేవీగా, మూడవ రోజున అన్నపూర్ణాదేవీగా, నాల్గవ రోజు మహాలక్ష్మీదేవి, ఐదవ రోజు బాలత్రిపురా సుందరీ దేవి, ఆరవ రోజున శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి, ఏడవ రోజున సరస్వతీ దేవి, ఎనిమిదో రోజున దుర్గాదేవి, తొమ్మిదో రోజున శ్రీ మహిషాసుర మర్ధిని, అని తెలిపారు.

## సంక్షోభంలోనూ చంద్రబాబు వల్లే సంక్షేమం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి



కారంపూడి మండలం, (శుభోదయం న్యూస్) : కారంపూడి పట్టణంలోని టౌన్ సెంటర్ నందు "ఇది మంచి ప్రభుత్వం " కార్యక్రమాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన 'ఇది మంచి ప్రభుత్వం' బ్రోచర్ ను ఆవిష్కరించారు. అనంతరం మండల పరిషత్



కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం రాతి యుగం నుంచి స్వర్ణయుగం దిశగా అడుగులు వేస్తోందని అయన చెప్పారు. తమది అసలైన ప్రజా ప్రభుత్వమని ప్రజలే చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందంటూ భరోసా కల్పించారు. ప్రజలకు సంక్షేమ అందించే దిశలో పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉన్నం. లక్ష్మీనారాయణ,పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, చప్పిడి రాము, బొల్లినేడి శీను, గోళ్ల సురేష్ యాదవ్, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, మునుగోడు సత్యం, కర్ణం సైదారావు, బాలు నాయక్, తుపాకులు రత్తయ్య, ఎంపీడీఓ గంట శ్రీనివాసరావు, ఈఓ పిఆర్డి సత్య ప్రసాద్, ఏపీఓ కోటిరెడ్డి, కుటమి నేతలు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కారంపూడి మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ క్రీడా ఎంపికలు



కారంపూడి మండలం, (శుభోదయం న్యూస్) : గత మూడు రోజులుగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో క్రీడా ఎంపికలు కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఇందులో భాగంగా ఖో ఖో,కబాడ్డి ,వాలీబాల్, బ్యాట్మెంటన్, యోగా,చెస్,అథ్లెటిక్స్ అంశాల నందు అండర్ -14మరియు అండర్ -17 బాల బాలికల కు ఎంపికలు నిర్వహించారని శనివారం తో క్రీడా ఎంపికలు ముగిచాయని మండల క్రీడా కో ఆర్డినేటర్ స్వర్ణరాజు తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 24 నుంచి 27 వరకు మాచర్ల నియోజకవర్గం స్థాయిలో ఎంపికల్లో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత శివ గారు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాలునాయక్ గారు, పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు మోదిని సా, పెద్దలు లక్ష్మీనారాయణ,హనుమంతరావు, కజ్జం.ఆంజనేయులు, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, చిన్న రత్తయ్య,అంజమ్మ, కాలేశ్వరరావు, రమేష్, సువార్త, ప్రమీల,రేణుక మరియు వివిధ వ్యాయామ ఉపాధ్యాయులు మరియు ఈ పాఠశాల సిబ్బంది, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బంగారు, వెండి పతకాలను సాధించిన శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థులు



సిద్ధవటం, సెప్టెంబర్ 21( శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థులు టాటా బిల్డింగ్ టాటా సాఫ్ట్వేర్ టిసిఎస్ సమస్త వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పాల్గొని విజయ దుందుభి మోగించారు దేశవ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థుల విద్య నైపుణ్య సామర్థ్యాలను గుర్తించడానికి స్మార్ట్ ఇండియా నిర్మాణంలో యువత పాత్ర ఇన్నోవేషన్ ఎంటర్ ప్రేన్యూర్షిప్ కమ్యూనిటీ సర్వీస్ లేదా పాలనలో పాల్గొనడం ద్వారా దేశాన్ని స్మార్ట్ గా మార్చడానికి యువత ఎలా దోహదపడుతుంది నిర్వహించిన ఈ పోటీ పరీక్షలలో



సిద్ధపటంలోని శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు నిమ్మకాయల పూజిత, కరణం పాటు హేమ వర్షిని, సయ్యద్ ఇందాద్ ఖాద్రి, బంగారు పతకాలను సాధించారు, అలాగే నల్లారి సహస్ర, చాటకుంట మానస, కాకర్ల చెన్నకేశవరెడ్డి, వెండి పథకాలను సాధించారు, ఈ పోటీలను టాటా సమస్త ప్రతినిధులు ఆయేషా, ఫయిామ్, మల్లికార్జున నిర్వహించిన పథకాలను సాధించి వారికి బహుమతులను అందజేశారు, టాటా సమస్త ప్రతినిధులు పాఠశాల ప్రిన్సిపాల్ కె రేవతి దేవి గారికి అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ పోల వెంకటసుబ్బయ్య పథకాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.

## 11 వ పటాలంలో ఘనంగా గురజాడ వేడుకలు



సిద్దవటం, సెప్టెంబర్ 21( శుభోదయం న్యూస్): మండల పరిధిలోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురజాడ వేడుకలు ఘనంగా నిర్వహించారు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రార్థన సమయంలో గురజాడ రాసిన దేశమును ప్రేమించుమన్నా అనే దేశభక్తి గేయాన్ని విద్యార్థులచే అలపింప చేశారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం నాగమణి రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రమణయ్య, పోతులూరయ్య, గురజాడ వెంకట అప్పారావు సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. జల విజ్ఞాన వేదిక కడప జిల్లా అధ్యక్షులు సమీర్ భాష మాట్లాడుతూ, ఆర్థిక అభివృద్ధి నైపుణ్యం నడిపించి సమాజాన్ని నిజమైన ప్రజాస్వామ్యం నైపుణ్యంగా మళ్ళించే దే గురజాడ దృష్టిలో నిజమైన దేశభక్తి అని ఆయన అన్నారు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 25న కొండపిలో "ముసికి సాగర్ నీరు" సదస్సు



టంగుటూరు, (శుభోదయం న్యూస్): ఎన్ఎస్పి ఒంగోలు బ్రాంచ్ కాలువ ద్వారా ముసికి సాగర్ నీరు నడపాలని, తద్వారా రైతుల వెతలు తీర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25 బుధవారం కొండపి లో సదస్సు నిర్వహిస్తున్నట్లు, టంగుటూరు మండల సిపిఎం నాయకులు వి మోజెస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు వేజెండ్ల సింగయ్య, పరిటాల కోటేశ్వరరావు వివిధ ప్రజా సంఘాల నాయకులు టి రాము, టీ ప్రభాకర్, బి సతీష్ తదితరులు ఈకర పత్రాలు విడుదల చేసిన వారిలో ఉన్నారు.

## ఇది మన ప్రభుత్వం, మంచిని పంచిన 100 రోజుల ప్రభుత్వం : ఎరిక్షన్ బాబు



యర్రగొండపాలెం, (శుభోదయం న్యూస్): ఎన్నికల ముందు ఏ హామీలయితే ప్రజలకు ఇచ్చామో ఎన్నికల అనంతరం ఇచ్చిన హామీలను తూచ తప్పకుండగా పాటిస్తు ముందుకు సాగుతున్నా మా మంచిప్రభుత్వం ఇదని యర్రగొండపాలెం నియోజక వర్గఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంలో



యర్రగొండపాలెం పంచాయితీ కార్యాలయం బయట జాతీయ రహదారిపై నిర్వహించిన మామంచి ప్రభుత్వం కార్యాక్రమానికి పంచాయితీ కార్యాదర్శి రాజశేఖరెడ్డి అధ్యక్షత వహించారు. ఈసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నా ఎరిక్షన్ బాబు మాట్లాడబోతుండగా పక్కనే మసీదునుంచి ఆజా రావాడంతో తన ప్రసంగాన్ని ఆజా అయిపోయేంతవరకు ఆపివేసారు. ఆ తరువాత మాట్లాడుతూచంద్రబాబు ఇచ్చిన హామీలలో 16వేల 437 డిఎస్సీ పోస్టులకు తొలిసంతకం చేసారని, వృద్దులకు 4 వేలు వికలాంగులకు 6 వేల పెన్షన్లు పెంచి చరిత్రలో నిలిచి పోయారని, అదేవిధంగా పేదవాడి ఆకలి తీర్చెందుకు 175 అన్నాక్యాంటీన్లు ప్రారంభించారని తెలిపారు. త్వరలో మహిళలకు 3 ఉచిత గ్యాసు సిలెండర్లు, ఉచిత బస్సుప్రయాణం ప్రారంభించభోతున్నారని అన్నారు.గతప్రభుత్వంలో ఇక్కడ పనిచేసిన మంత్రిలాగా నేను డంబికాలకు పోయేవాడిని కాదని, ఉద్యోగస్తులు అది తెలుసుకొని మసులు కోవాలని కోరారు.ఈ కార్యాక్రమంలో %ణూాణూ% ,సాయి కూమార్ , బిజెపి ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరరావు, జనసేన ప్రతినిధి ఆకుల రమేశూ,లతో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన వేగినాటి శీను, చేకూరి సుబ్బయ్య, కామేపల్లి వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్ వలి, వెంగళ్ రెడ్డి, ముత్తులూరి మల్లిఖార్జున చారి. తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వు కలిపిన నెయ్యితో ప్రసాదాల?

### వైసీపీ ప్రభుత్వం నిర్వహణపై హిందూ సాంప్రదాయం మంటగలిపిన వైనం



సిద్ధవటం, సెప్టెంబర్ 21( శుభోదయం న్యూస్ ) : పవిత్రమైన తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డు జంతువుల కొవ్వుతో అపవిత్రం చేసిన వ్యవహారం హిందూ మనోభావాలు దెబ్బతిన్నాయని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు దారపునేని రాజా నాయుడు శనివారం జంగాలపల్లి గ్రామపంచాయతీలోని కమ్మ పాలెం గ్రామంలో తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి తప్పిదాల వల్ల తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని గత ఐదు సంవత్సరాలుగా వైయస్సార్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హిందూ దేవాలయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒంటెద్దు పోకడతో నిర్వహిస్తున్నారని హిందూ దేవాలయాలు అంటే ఆయనకు ఎందుకు ఇంత నిర్లక్ష్యం అని రాజా నాయుడు మండిపడ్డారు తిరుమల దేవస్థానం పై ఇంత అపచారమా? కొవ్వు కలిపిన నెయ్యితో ప్రసాదాలు చేశారని కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ల్యాబ్లో బట్టబయలు అయిందని తెలియజేశారు. రివర్స్ టెండరింగ్ విధానమే శ్రీవారి లడ్డు ప్రసాదాలు నాణ్యత విషయంలో కొంప ముంచిందని దీని వెనకాల వేలకోట్ల రూపాయలు వైసీపీ నాయకులు జేబులోనికి చేరిందని దీనిపై సమగ్ర విచారణ చేసి తి(రుమల తిరుపతి వెంకన్న భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వారిపై కఠినంగా శిక్షించాలని ఆయన తెలియజేశారు.

## స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

ఇబ్రహీంపట్నం (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : విజయవాడ రూరల్ మండలం పైడూరుపాడు గ్రామంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.గ్రామాల్లో శుభ్రత పరిశుభ్రతపై స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆదేశించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ కార్యక్రమాన్ని కరపత్రాలు ముద్రించి ప్రతి ఇంటికి సచివాలయ సిబ్బంది అందజేయాలన్నారు.గ్రామాల్లో మురుగునీటి కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్థాలపైన బహిరంగ మలమూత్ర విసర్జనపైన అవగాహన కల్పించాలన్నారు.స్వచ్ఛభారత్ దినోత్సవం ప్రజల భాగస్వామ్యంతో వేడుకగా జరగాలన్నారు. శ్రమదానాలు కూడా నిర్వహించి ప్రతి ప్రాంతాన్ని శుభ్రపరచాలన్నారు. స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించాలని అన్నారు. ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## సుజన చౌదరి ఔదార్యం కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



విజయవాడ (శుభోదయం న్యూస్ )పశ్చిమ రిపోర్టర్ శాసనసభ్యులు సుజన చౌదరి ఆదేశాలతో 48వ డివిజన్ పరిధిలో అనారోగ్యంతో మరణించిన పోలవరపు నూకరాజు వయసు 66 సం కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది కూటమి నాయకులతో కలిసి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. రిక్షవాలా అయినటువంటి పోలవరపు నూకరాజు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు దేవిన హరిప్రసాద్ సుజనా దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశాలు జారీచేశారు . ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది శనివారం ఆర్థిక సాయం అందజేశారు . కార్యకర్తలకు ఎన్డీఏ కూటమి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే సుజనాకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శివం శరణాలయంలో ఘనంగా సేవా కార్యక్రమాలు




ఒంగోలు, (శుభోదయం న్యూస్ ): సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్కుమార్ జన్మదినం సందర్భంగా ఒంగోలు అన్నవరప్పాడులోని శివం నిత్యాన్నదాన శరణాలయంలో శనివారం పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు యడ్లపల్లి రాంబ్రహ్మం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే విజయ్కుమార్కు అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నగరంలోని పి.వి.ఆర్.బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లు, వస్త్రాల పంపిణీ జరిగింది. ఆశ్రమంలోని వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం శరణాలయంతో పాటు నగరంలోని పలు ప్రదేశాలలో సుమారు 400 మంది అనాథలు, నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పూరి చలమయ్య మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించే గొప్పవ్యక్తి బి.ఎన్.విజయ్ కుమార్ అని, ఆయన జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు మాట్లాడుతూ ఎంతో నిరాడంబరంగా ఉంటూ నిరంతరం ప్రజాసేవకు అంకితమయిన గొప్ప నాయకుడు బి.ఎన్.విజయ్కుమార్ అన్నారు. శివం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి మాట్లాడుతూ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్కుమార్ జన్మదినం సందర్భంగా తమ శరణాలయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముప్పూరి చలమయ్య, కూరాకుల కరుణాకర్ రెడ్డి, యడ్లపల్లి సురేష్, యలమంచిలి నాగేశ్వర రావు, ఉన్నం మురళి, గుడిపూడి అనిల్, లోకేష్ ఎం చౌదరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



ఒంగోలు, (శుభోదయం న్యూస్): దోస్తీ ఫౌండేషన్ చైర్మెన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో ఒంగోలు హౌసింగ్ బోర్డ్ లోని బొమ్మరిల్లు అనాథ పిల్లల ఆశ్రమానికి బియ్యము నిత్యవసర వస్తువులు తోపాటు పిల్లలకునోట్ బుక్స్ పండ్లు కాయలు మరియు ప్రభుత్వ బదిరీల పాఠశాల నందు వంద మంది పిల్లలకు పండ్లు కాయలు బిస్కెట్లు కేకులు పంపిణీ చేశారు. షేక్ జానీ భాష కుమార్తె మొహరీసనా పుట్టినరోజు చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మహబూబ్ మాట్లాడుతూ.. పుట్టిన రోజున ఆడంబరాలకు పోకుండా ఇలా సమాజ సేవ చేయడం ఆదర్శనీయం అన్నారు పేద విద్యార్థులకు స్వీట్లు పండ్లు కాయలు తోపాటు పట్టెడన్నం పెట్టి వారి కళ్ళల్లో ఆనందం చూడటం ఎనలేని సంతోషాన్ని కలిగించిందని అన్నారు. మెహరి సన తండ్రి జానీ భాష మాట్లాడుతూ మా కుమార్తె పుట్టినరోజు మీ అందరి మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని పేద విద్యార్థులకు తమ వంతుగా సహకారం అందిస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు. నత్తల శ్రీనివాసరావు. చౌదరి బొమ్మరిల్లు నిర్వాహకులు ఖాసీం రాజ్యలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం



నరసరావుపేట, (శుభోదయం న్యూస్ ): సంతమాగులూరు మండలంలోని పాత మాగులూరు గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక విగ్రహం నిమగ్నం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామంలోని చిన్న పెద్ద అంటూ తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది



# గంజాయిపైన ఉక్కుపాదం

## మోపుతాం నగరంలో విస్తృతంగా తనికీలు




విజయవాడ(శుభోదయం న్యూస్ )ఈస్ట్ రిపోర్టర్ : పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు మేరకు గుణదల ఇన్స్పెక్టర్, వాసిరెడ్డి శ్రీను, గుణదల ఎస్సై ధర్మరాజు మరియు గుణదల పోలీస్ స్టేషన్ సిబ్బంది, గుణదల పిఎస్ పరిధిలో



గల పరిసర ప్రాంతాలలో గంజాయి అమ్ముటకు మరియు పీల్చుటకు అలవాటు పడిన వ్యక్తులు సంచరిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమైనది, అలాగే గంజాయి తాగే అవకాశం ఉన్న ప్రాంతాలలో విస్తృతంగా సోదలు చేయడమైనది

# సిజి ప్రాజెక్ట్ మత్స్యశాఖ సభ వాయిదా



తనకల్లు, ( శుభోదయం న్యూస్): సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం తనకల్లు మండలం ముండ్లవారిపల్లి పంచాయతీ నందు సిజి ప్రాజెక్ట్ 1980 లో కో ఆపరేటింగ్ సొసైటీ అప్పుడు ఏర్పాటు చేయడం జరిగింది గురువారం మళ్లీ కొత్త మహాసభ ఏర్పాటు చేయడం జరిగింది ఆ ఏర్పాటులో కొంతమంది సభ్యులు వాళ్ళు చెప్పిన విధంగా నడుచుకోవాలంటూ ఎస్టీ సామాజిక వర్గం మీదకు కొంతమంది దౌర్జన్యానికి దిగారు అదేవిధంగా చేప శాఖ అధికారులు కూడా చూసిచూన్నట్టుగా ఉన్నారు అందువలన శనివారం జరిగిన మహాసభ వాయిదా వేయడం జరిగింది. గ్రామ ప్రజలు మాట్లాడుతూ దగ్గరలో జిల్లా కలెక్టర్ కు ఇక్కడ జరుగుతున్న సమస్యలు కొన్ని తాండ గ్రామాలు బిమ్లా నాయక్ తాండ. బూలే నాయక్ తాండ. పి ఆర్ తాండ. వెంకట్రాయన పల్లి. దండువారిపల్లి. ఈ గ్రామాలలో ఒక సభ్యులను కూడా ఎంచుకోలేదు అందువలన ఈ సభ వాయిదా వేయడం జరిగింది అని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలోపౌష్టికాహార మాసష్టవము



తనకల్లు, (శుభోదయం న్యూస్ ): సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం తనకల్లు మండలం పరిధిలోని గేమే నాయక్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో ఐసిడిఎస్ సహకారంతో సర్పంచ్ మూడే కాంతమ్మ అధ్యక్షతన సూపర్వైజర్ లక్ష్మీ దేవమ్మ. ఆధ్వర్యంలో శనివారం పౌష్టికాహార మాసష్టవము ఇంటింటా జరపడం జరిగింది అదేవిధంగా తల్లులకు గర్భవతులకు బాలింతలకు చిన్నారులకు డైట్ ప్లేట్ నందు మనం తినే ఆహారం చూపించడం జరిగింది మనము రోజు ఏ ఆహారం తీసుకోవాలి ఏ రకమైన భోజనం తీసుకోవాలి ప్రతిరోజు ఒక భోజనం పాలు పండ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుంది అని తెలిపారు అలాగే పుట్టిన బిడ్డకు తల్లికి బిడ్డకు ఇచ్చే ముర్రిపాలు అమృతంతో సమానమన్నారు బాలింతలు పిల్లలను ఆరోగ్యవంతంగా పెంచుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి



సూపర్వైజర్ లక్ష్మీ దేవమ్మ. సర్పంచ్ మూడే కాంతమ్మ. ఎం ఎల్ హెచ్ ఓ గణేష్. ఏఎన్ఎం మమత అంగనవాడి సిబ్బంది శివమ్మ. సునీత. భాగ్యమ్మ. భారతి. నిర్మల. అనురాధ. భాగ్యలక్ష్మి. వెంకటరమణమ్మ. గర్భిణీ స్త్రీలు. పిల్లలు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి వందరోజులు పండుగా..



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): గాజువాక నియోజకవర్గం వడ్లపూడి 87 వార్డులో మంచి ప్రభుత్వానికి వందరోజులు అని ఇంటింట ప్రచారంలో రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం జగన్ అన్నారు. ఈ సందర్భంగా 87 వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారికి మరియు స్వతంత్ర సమరయోధులు సర్దార్ గౌత్ లచ్చన్న విగ్రహాలకు పూలమాలలువేసి నివాళు లర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా , కరపత్రాలతో ఇంటింటికి వెళ్లి ఈ వంద రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన



అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జిల్లా నాయకులు కర్రి కన్నారావు, సీనియర్ నాయకులు ప్రగడ దానయ్య, గెద్దాడ రాంబాబు, దుగ్గపు రాజేంద్రప్రసాద్, కనకసత్యం, భాగ్య లక్ష్మి , జాన్ రమేష్ , కడుపుట్ల శ్రీను,పోతల కృష్ణ,బోండా శ్రీను గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులుచిన్నతనంనుండే పోటీతత్వం కలిగిఉండాలి







ట్రగుంట (శుభోదయం న్యూస్) : విద్యార్థులు పాఠశాలస్థాయినుండి పోటీ తత్వంకలిగిఉండి, చదువులోనూ ఆటల్లోనూ రాణించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారివెంకట సుబ్బారావు విద్యార్థులకు సూచించాడు. స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా శనివారం అక్కరాజువారి కండ్రికలోని ఎం కె ఎస్ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన చిత్రలేఖనం పోటీలకు ఎంపీడీవో హాజరయ్యారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా బోగోలుమండలంతెలుగుదేశం పార్టీకన్వీనర్ మాలెపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలు చిన్నతనంనుండేఆటలలో చదువుల్లో పోటీతత్వం కలిగివుండి భవిష్యత్తు ప్రణాళికలు సిద్ధంచేసుకోవాలన్నారు. పై కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహర్ నాయుడు, ఈఓఆర్ డిఅబ్దుల్ జహీర్, పంచాయితీకార్యదర్శి సుబ్బరాయుడు, తెలుగుదేశం నాయకులు చిలకపాటి వెంకటేశ్వర్లు, ప్యాట్రిక్, అరుణమ్మ, ప్రభాకర్, సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బాలసముద్రం లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



తనకల్లు, (శుభోదయం న్యూస్): సత్య సాయి జిల్లా తనకల్లు మండలం బాలసముద్రం పంచాయితీలో కదిరి నియోజవర్గం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు ఘనంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంని ప్రారంభించిన మహాకూటమి నాయకులు చంద్రబాబు నాయుడు కాలనీలో జిల్లా టిడిపి బీసీ సెల్



ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణం మాట్లాడుతూ మహా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి 100 రోజులవుతున్న సందర్భంగా ప్రతి ఇంటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించడం జరిగింది మరి రాష్ట్రంలో మహాకూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి మంచి పనులు ఏవైతే ఉన్నాయో అవన్నీ కూడా ప్రతి ఒక్కరికి వివరించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేస్తున్నటువంటి కష్టం విజయవాడ ప్రాంతాలలో నెలకొన్నటువంటి వరద బాధితుల కుటుంబాలు అయితేనే ఆ ప్రాంతాల్లో దగ్గరుండి పనిచేసే విజయవాడ ప్రాంతం ఎలా ఉంటుందో అలా చేసిన ఘనత మహాకూటమి ప్రభుత్వానికి ఉంది అదేవిధంగా ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిని మూడు సిలిండర్లు ఉచితంగా ఉచిత బస్సు ప్రయాణం రైతులకు డ్రిప్పులు అన్ని ఇన్ని కాదు చేస్తున్న ప్రభుత్వాన్ని 100 రోజుల్లో ప్రజలు మంచి ప్రభుత్వాన్ని ప్రజలు అభినందనలు తెలుపుతున్న ఈకార్యక్రమంలో అధికారులు పంచాయతీ సెక్రెటరీ ఆంజనేయులు విఆర్ఓ నజీర్ గణేష్ జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ జనసేన మండల కన్వీనర్ కేవీ రమణ మాజీ సర్పంచ్ గోవిందు క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున బూత్ కన్వీనర్లు సుబ్బయ్య వెంకటరమణ శంకర వాల్మీకి అధ్యక్షుడు అశోక్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పులికంటి నరసింహులు పులి మహేష్ పూజారి కిష్టన్న వెంకటేష్ భాస్కర్ నాయక్ వేణుగోపాల్ నాయుడు నాగరాజు మస్తాన్ సమర అంజి భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## సమ్మేళత విద్య అసిస్టెంట్ కోఆర్డినేటర్ రమణమూర్తి



సిద్ధవటం, సెప్టెంబర్ 21( శుభోదయం న్యూస్) : సిద్ధవటం మండలం ఎస్ రాజంపేట శనివారం సమ్మేళత విద్య అసిస్టెంట్ కోఆర్డినేటర్ రమణమూర్తి ప్రత్యేక అవసరాలు గల పిల్లల ఇంటి వద్దనే విద్యా కార్యక్రమాన్ని ఉపాధ్యాయుల పనితీరును ఆయన పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శనివారం ఇంటి వద్దనే విద్యలో భాగంగా ఎస్ రాజంపేటలో పర్యవేక్షణ చేశామని ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యక్షత తీసుకోవాలని ప్రతి బుధవారం భవిత సెంటర్లో జరిగే ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రభుత్వం వీరికి ఎస్కార్టు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ లను ఉపకరణాలకు అందిస్తూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం

# కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## తెలుగుదేశం పార్టీ యాడికి మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు

యాడికి, సెప్టెంబర్ 21 (శుభోదయం న్యూస్):తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి వంద రోజులు పూర్తయిన సందర్భంగా మండలంలోని పాత పోలీస్ స్టేషన్ వద్ద నుంచి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం చేస్తున్నామని మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు తెలియజేశారు. వందరోజుల పాలనలో జరిగిన మంచి గురించి ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేయాలని తెలుగుదేశం పార్టీ మరియు తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఒక ప్రకటనలో తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజాపాలన నడుస్తోందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు పేర్కొన్నారు. ప్రకృతి విపత్తు ఎదురైనప్పటికీ త్వరలోనే దీపావళి కానుకగా మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ లను ఇవ్వబోతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పౌష్టికాహార మాసోత్సవాల్లో పాల్గొన్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):ఈ సందర్భంగా పోషకాహార కిట్లు పంపిణీ చేయడంతో పాటు సిబ్బంది తయారుచేసిన వంటకాలను పరిశీలించి రుచి చూశారు. గర్భిణీలకు సీమంతాలు ఏర్పాటు చేయగా వారికి ఆశీర్వచనాలు అందజేశారు. అదే ప్రాంగణంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అరుణ, వైద్యాధికారి మారుతీరావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసిల్దార్ స్వర్ణ, మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, అంగన్వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):గుడ్లూరు మండలం మొగుళ్ళూరులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం మధ్యాహ్నం పరిశీలించారు. విద్యాలయం ప్రాంగణంలో వంటగది, ఇతర రూములను, పారిశుధ్యాన్ని పరిశీలించారు.



క్లాసు రూములకు వెళ్లి సౌకర్యాలు ఎలా ఉన్నాయో విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో 200 మందికి పైగా విద్యార్థినులు ఉంటున్నారని, ఈ ఏడాది కొత్తగా జూనియర్ కాలేజీ తరగతులు ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ అమృత జ్యోత్స్న, ఎమ్మెల్యేకు వివరించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, ఆహార పదార్థాలు సూచి శుభ్రతతో ఉండేలా జాగ్రత్త తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థినులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలన్నారు. అలాగే విద్యాలయం ప్రహరీ ఎత్తు పెంచి గ్రిల్స్ ఏర్పాటు చేయడంతో పాటు బయట వైపు లైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బయట జంగిల్ క్లియరెన్స్ చేయాలని సూచించారు. అవసరమైతే పంచాయతీ నుంచి నిధులు తీసుకొని అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు.

# అప్పుల బాధతో చికెన్ వ్యాపారి ఆత్మహత్య



రేగొండ, (శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రానికి చెందిన ఓ చికెన్ వ్యాపారి ఆర్థిక ఇబ్బందులతో వేములవాడలో ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలో చికెన్ వ్యాపారం చేసే కరుణాకర్ రెడ్డి ఇటీవల అప్పుల బాధకు గురై నెలరోజులపాటు పరారయ్యాడు. తర్వాత గ్రామానికి చేరుకొని అందరి అప్పులు ఇస్తానని నమ్మబలికాడు. కానీ ఇటీవల అప్పుల బాధకు గురై వారం రోజుల క్రితం మళ్లీ పరారయ్యాడు. సుమారు మూడు కోట్ల రూపాయల అప్పులు అయినట్లు సమాచారం. కాగా చివరికి సిద్దిపేట జిల్లా వేములవాడలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య శ్రీదేవి, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిసింది. భార్య ఫిర్యాదు మేరకు వేములవాడ పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. మృతునికి అప్పులు ఇచ్చిన వారంతా ఆందోళనకు గురవుతున్నారని తెలిసింది.

## ప్రాథమిక పాఠశాల అయినాపూర్ విద్యార్థులకు ఐడి కార్డు బెల్టు ,టై,ల పంపిణీ కార్యక్రమం....



దోమ, (శుభోదయం న్యూస్ ): ప్రాథమిక పాఠశాల అయినా పూర్ లో విద్యార్థి ఐడి కార్డ్ బెల్టు టై లనూ పాఠశాల చైర్మన్ దస్తమ్మ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేఘ్య, దోమ మండల్ బీసీ సంక్షేమ అధ్యక్షుడు గోవర్ధన్ గాల చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులు,మరియు ఆయా యువజన సంఘాలు,నాయకులు,పాల్గొన్నారు.

## వినాయక నిమర్జనంలో పాల్గొన్న దోమ మండలం ఓ బిసి మోర్చా బిజెపి అధ్యక్షులు గోవర్ధన్ ముదిరాజ్



దోమ, (శుభోదయం న్యూస్): దోమ మండలంలోని అయినపూర్ గ్రామం అంబేద్కర్ యువజన సంఘం 16వ రోజులు అందుకొని నిమర్జనం కార్యక్రమానికి వెళ్తున్న గణనాథుడు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందన తెలుపుతూ నా వంతు సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని శాంతియుతంగా కార్యక్రమాలను కొనసాగించాలని కోరడం జరిగింది సన్మాన కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వెంకట్, ఎర్ర ఎల్లప్ప ఎర్ర భీమేష్, ఎర్ర అంజయ్య పుట్ట వెంకటయ్య దోమ భీమయ్య పొట్ట అంజయ్య, గురక్కా రాములు, బాలయ్య,నవీన్ కుమార్,దోమ భీమయ్య గార్లపల్లి భీమయ్య, వరంగల్ నర్సింలు, సరగల్ల వెంకట్, గార్లపల్లి మహేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ లో నీరు.. అధికారులపై వాపోతున్న బాధితుడు



దోమ, (శుభోదయం న్యూస్ ):వికారాబాద్ జిల్లా మండలం మోత్కూరు గ్రామ వాసి హెచ్.పీ గ్యాస్ కస్టమర్ బ్యాగరి శ్రీనివాస్ గత నెలాఖరులు గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్నాడు. అయితే ఈరోజు ఉదయం వంట చేస్తుండగా సడన్గా మంట మధ్యలో ఆగిపోయింది, సిలిండర్ ను చూస్తే బరువుగా అనిపించిన మంట రావడంలేదని చూస్తే గ్యాస్ సిలిండర్ లో నీటి సౌండ్ రావడంతో అందులో సగం మీరే ఉందని అర్థమైంది, బాధితుడు మాట్లాడుతూ.. నేను ఎప్పుడూ గ్యాస్ బుక్ చేసుకున్న రెండు నెలలకు పైగా వస్తూ ఉండేది, కానీ ఈసారి 20 రోజుల ముందే అయిపోవడం నన్ను ఆశ్చర్యపరిచింది. దోమ హెచ్. పి గ్యాస్ ఆఫీస్ కి వెళ్లి అధికారులతో మాట్లాడుతానని బాధితుడు తెలిపాడు..

## 2019 జూన్ తరువాత వచ్చిన న్యాయవాదులందరికి హెల్త్ కార్డ్స్ వర్తింప చెయ్యాలి, ఐలు పిలుపు



రామగుండం: సెప్టెంబర్21, (శుభోదయం న్యూస్)ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ పెద్దపెల్లి జిల్లా కమిటీ నిర్ణయం మేరకు గోదావరిఖని %ూ×ూఖ% ఆధ్వర్యంలో, జూన్ 2019 సంవత్సరం నుండి బార్ కౌన్సిల్ లో నమోదు చేసుకున్న న్యాయవాదులకు తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ యిచ్చే హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు ఇప్పటివరకు అందుబాటులోకి రాలేదు అని, అందుకుగాను తెలంగాణ రాష్ట్ర లా సెక్రెటరీ గారికి పోస్టు కార్డుల ఉద్యమం ఈరోజు గోదావరిఖనిలో అధ్యక్ష కార్యదర్శులు ఆసంపల్లి రవికుమార్ రామటెంకి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది . రాష్ట్ర ఉపాధ్యక్షులు శైలజ మాట్లాడుతూ, గోదావరిఖని లో దాదాపు 70మంది 2019 జూన్ తరువాత నమోదు అయిన న్యాయవాదులు ఉన్నారు



వారికి నేటికీ హెల్త్ కార్డ్స్ రాలేదు అలాగే రాష్ట్రవ్యాపీతంగా వేలమంది న్యాయవాదులకు కార్డ్స్ లేవు కావున తక్షణమే 2019 జూన్ తరువాత వచ్చిన న్యాయవాదులందరికి తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ హెల్త్ కార్డ్స్ యివ్వాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గోష్క ప్రకాష్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చెందాల శైలజ మరియు ఎరుకల ప్రదీప్ కుమార్ గాదె శ్రీలత, రేష్మ సుజాత షానవాజ్ రజిత స్రవంతి నూతి సురేష్ వేణు శ్రీకాంత్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డిజిటల్ అక్షరాస్యత మరియు సాంకేతిక సాధికారతపై బోధనేతర సిబ్బందికి కార్యశాల



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ఈ రోజు సిబిఐటి కళాశాలలో ఎమ్ సిఏ విభాగ ఆధ్వర్యంలో కళాశాలలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి డిజిటల్ అక్షరాస్యత మరియు సాంకేతిక సాధికారతపై రెండు రోజుల కార్యశాల ఏ రోజు ప్రారంభించబడింది. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవనికి కళాశాల ఐ క్యూ ఎ సి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ కోటేశ్వర రావు ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగిస్తూ మనకు ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని చాల అవసరం. నేటి డిజిటల్ వ్యవస్థలో, డిజిటల్ అక్షరాస్యత మన ఉపాధికి , మరియు విద్యకి చాల అవసరం. మనం చేసే ప్రతి పనిలో సాంకేతికత ముడిపడి వున్నది. అందువల్ల డిజిటల్ అక్షరాస్యత మరియు సాంకేతిక సాధికారత చాల ముఖ్యం. ఈ కార్యక్రమ నిర్వహణకర్త డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్ ప్రసంగిస్తూ ప్రాథమిక కంప్యూటర్ వినియోగం, ఇంటర్నెట్ నావిగేషన్ మరియు డిజిటల్ ఇంటర్ఫేస్లను అర్థం చేసుకోవడం మనకు చాల అవసరం, డిజిటల్ మూలాల నుండి సమాచారాన్ని కనుగొనడం, మూల్యాంకనం చేయడం మరియు సంశ్లేషణ చేయగల సామర్థ్యం, ??అవిశ్వసనీయ సమాచారం నుండి విశ్వసనీయతను గుర్తించడం.ఇమెయిల్, సోషల్ మీడియా మరియు ఆన్లైన్ సహకార సాధనాలతో సహా వివిధ రకాల డిజిటల్ కమ్యూనికేషన్లను అర్థం చేసుకోవడం మరియు సమర్థవంతంగా ఉపయోగించడం.ఆన్లైన్ గోప్యత, డిజిటల్ భద్రత మరియు ఫిషింగ్ మరియు హ్యాకింగ్ వంటి సైబర్ బెదిరింపుల నుండి తనను తాను ఎలా రక్షించుకోవాలో తెలుసుకోవడం చాల అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు డాక్టర్ ఎమ్ రాంచందర్, శ్రీ శ్రీనివాస్, శ్రీ పి రాంబాబు, శ్రీ కొండల్ రెడ్డి , శ్రీమతి ప్రవీణ లు బోధనేతర సిబ్బందికి తరగతులు నిర్వహించారు.

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణకు వినతి పత్రం



రామగుండం: సెప్టెంబర్21, (శుభోదయం న్యూస్) తెలంగాణ చర్మకారుల సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మి నారాయణ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో మేనేజర్ పార్క్ సంబంధించి అప్పటి ప్రభుత్వం 33 ఎకరాల స్థలం కేటాయించిందని దాన్ని పరీక్షించాలని వారిని కోరడం జరిగింది. దానికి స్పందించి ఎండి తో మాట్లాడతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్, నాయకులు మచ్చ వనజ, పెరిక రవి,పుల్లూరు సంతోష్,సావన పల్లి వెంకటస్వామి,ఈర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థ 38వ డివిజన్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం



గోదావరిఖని టౌన్: సెప్టెంబర్21, (శుభోదయం న్యూస్) రామగుండం కార్పొరేషన్ స్థానిక ఇందిరానగర్ 38వ డివిజన్ లో స్వచ్ఛత సేవా కార్యక్రమం నిర్వహించినారు. ఇందిరానగర్ పరిసర ప్రాంతాలలో మురికి నీరు,దోమలు అధికంగా ఉన్న కారణంగా సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ఈరోజు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మహిళా అధ్యక్షురాలు పోరండ్ల శారద మున్సిపల్ సిబ్బందితో చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ సిబ్బందికి 38వ డివిజన్ మహిళా బీసీ సెల్ మహిళా అధ్యక్షురాలు పోరండ్ల శారద కృతజ్ఞతలు తెలియజేసినారు.

## సిఐ భీమా నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కోటపాటి, యారవ



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్ రావు, కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ శ్రీనివాసులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పామూరు మండల పరిధిలో శాంతి భద్రతల విషయంలో, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సిఐ కి వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన భీమా నాయక్

ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్వామివారి చల్లని దీవెనలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం





రామగుండం: (శుభోదయం న్యూస్ ):స్వచ్ఛతా హీ సేవ -2024 కార్యక్రమంలో భాగంగా శనివారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గోదావరి ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో విద్యార్థినీ విద్యార్థులతో రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా , ఎన్ ఎస్ ఎస్ , ఎన్ సి సి కో ఆర్డినేటర్లు కిరణ్మయి , నరేష్ , అజయ్ తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించండి

### జాతీయ జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ మామిళ్ళ నారాయణస్వామి




యాడికి,(శుభోదయం న్యూస్ ): మండల కేంద్రంలో చిన్న వేపమాను వీధిలోని శివాలయం దగ్గర శనివారం చేనేత కార్మికుల సమస్యలపై జాతీయ చేనేత ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ మామిళ్ల నారాయణస్వామి ఆధ్వర్యంలో చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించడం జరిగినది .ఈ సమావేశంలో ప్రధానంగా మాస్టర్ వీవర్స్ గత ఐదు మాసాల నుంచి తగ్గించిన చీరల కూలీ రేట్లను పెంచాలని, డిజైన్ బట్టి రూ 100 రూ 200రూ 300 లు ఇంకా అంతకుమించి తగ్గించడంతోపాటు, డిజైన్ మార్పులు చేస్తూ అందుకు అయ్యే ఖర్చుల్ని కూడా కార్మికులు భరించాల్సినటువంటి పరిస్థితి ఉంది. సకాలంలో చేనేత కార్మికులకు ఇవ్వాల్సినటు వంటి కూలీ డబ్బులు కూడా ఇవ్వకుండా మాస్టర్ వీవర్స్ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. డిజైన్ మార్పిడి ఖర్చులు మాస్టర్ వీవర్స్ భరించాలి. దసరా పండుగ కు ఇనాములు ఇచ్చే సాంప్రదాయం ఉంది అదే అమలు చేయాలి.గత ప్రభుత్వంలో ప్రతి చేనేత కార్మిక కుటుంబానికి నేతన్న నేస్తం ద్వారా రూ.24000లు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అయ్యేది ప్రస్తుత ఎన్ డి ఏ భాగస్వామ్య ప్రభుత్వం చేనేత కార్మికులకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నప్పటికీ 200 యూనిట్లకి పెంచాల్సిన అవసరం ఉంది. చేనేత కార్మికులకు50 మంది చేనేత కార్మికులతో నూతన సహకార సంఘాలను ఏర్పాటు చేయాలి. ఎన్ హెచ్ డి సి పట్టు రాయితీ 15% ప్రతి చేనేత కేంద్రంలో ఏర్పాటు చేయాలి. చేనేత కార్మికులకు ఎలాంటి పూచికత్తు లేకుండా చేనేత ముద్ర రుణాలు ఐదు లక్షల రూపాయలు 50% సబ్సిడీతో ఇవ్వాలి. ప్రభుత్వమే చేనేత కార్మికులు తయారు చేసినటువంటి చీరలను కొనుగోలు చేసి, చీరలు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలి. ఈ సమస్యల పైన ఈనెల 23న చేనేత ధర్నాలో ప్రతి చేనేత కార్మికుడు పాల్గొనడంతో పాటు, సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు చేనేతకు సంబంధించిన మగ్గం నేయడం గాని జరిపోయడం కానీ డోలు చుట్టడం కానీ, అచ్చులు అతకడం కానీ ఎలాంటి చేనేతకు సంబంధించినటువంటి పనులు చేయకుండా స్వచ్ఛందంగా చేనేత కార్మికులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ చేనేత ఐక్యవేదిక మండల కన్వీనర్ కోదండరావు, హాజీ పీర, చారగుండ్ల నరసింహ, పి రామాంజనేయులు, వెంకటేష్, కృష్ణ ప్రసాద్, వాసుదేవ్, చంద్రశేఖర్, రామకృష్ణ తదితర చేనేత కార్మికులు పాల్గొనడం జరిగినది.

## శ్రీనివాసుని సన్నిధిలో ఏఎంసి చైర్మన్ యారవ ప్రత్యేక పూజలు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): నెల్లూరు జిల్లా వరికుంటపాడు వద్ద పెంద్యాల సూర్యనారాయణ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ గోదాదేవి, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాసుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి చల్లని దీవెనలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. స్వామిని దర్శించుకున్న వారిలో పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ తదితరులు ఉన్నారు.

## ఆదివారం, సోమవారం నాడు వరద ప్రభావిత ప్రాంతాల సచివాలయాల్లో ఎన్నుమేరేషన్ లబ్ధిదారుల లిస్ట్ ప్రకటించబడును

### లెక్కింపులో ఏదైనా అభ్యంతరాలు ఉన్నచో తెలుపవచ్చు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



(శుభోదయం న్యూస్ ):విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర శనివారం నాడు విడుదల చేసిన ప్రకటనలో వరద ప్రభావిత ప్రాంతాలైన 32 వార్డులో ఉన్న సచివాలయాల్లో ఆదివారం అయినప్పటికీ సెలవు దినమైనప్పటికీ సచివాలయాలనియు తెరిచి ఉంచబడునని ఆఫీసర్లు అందరూను అందుబాటులో ఉంటారని, ఆ సచివాలయాల్లో ఎన్నుమేరేషన్ లబ్ధిదారుల లిస్టులను ప్రకటిస్తారని, ఆయా సచివాలయాల్లో సీనియర్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ కూడా అందుబాటులో ఉంటారని, వరద ప్రభావిత ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలందరూ ఒక్కసారి ప్రకటించిన లిస్టును చూసి అభ్యంతరాలు ఏవైనా ఉన్నచో వెంటనే అక్కడున్న సీనియర్ ఆఫీసర్ కి కానీ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ కి గాని తెలుపవచ్చని తెలిపారు. కావున ప్రజలందరూ తమ తమ సచివాలయంలోకి వెళ్లి ఆ లిస్టు ను గమనించవలసిందిగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర కోరారు.

## స్వచ్ఛత హి సేవఆధ్వర్యంలో భారీ ర్యాలీ



స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్ ):ఏలూరు జిల్లా.... కామవరపుకోట మండలం, ఆడమిల్లి పంచాయతీ లో శనివారం నాడు పంచాయతీ సర్పంచ్ గూడపాటి కేశవరావు ఆధ్వర్యంలో, లిస్వచ్ఛత హి సేవలి2024లి17 సెప్టెంబర్-2 అక్టోబర్ వరకు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆడమిల్లి పంచాయతీలో శనివారం నాడు ర్యాలీ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా, డి ఎల్ పి ఓ ఎం డి రాజావుల్ల, పంచాయతీ సెక్రెటరీ వి రాజేష్, టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్ కిలారి సత్యనారాయణ, చింతలపూడి నియోజకవర్గ అబ్జర్వర్, పారేపల్లి రామారావు,న ాయకులు జుజ్జూరి బాబ్జి,రాంబాబు, గ్రామస్తులు మరియు



తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు, పంచాయతీ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాలభిషేకం

## ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్



గోదావరిఖని టౌన్: సెప్టెంబర్21, (శుభోదయం న్యూస్) రామగుండం ఆర్ జి -1, ఆర్ జి -2 ఏరియాల్లో కార్మికులతో తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం ముఖ్య అతిథులు రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ హాజరై కాంగ్రెస్ పెద్దలకు పాలాభిషేకం చేశారు ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాలలో వాటా కల్పించడం కాంట్రాక్టు కార్మికుల్లో సంతోషంతో సంబరాలు చేసుకున్నారు, సింగరేణి చరిత్రలో కానీ వినీ ఎరుగని ఒక నూతన అధ్యయనం ఏ రోజు కూడా కాంట్రాక్టు కార్మికుల జోలి ఊసు తీయని గత ప్రభుత్వాలకూ కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులు ఉన్నారు అని గుర్తుచేసి లాభాలలో దసరా కానుక 5000 రూపాయలు



ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయం కార్మిక లోకంలో కాంగ్రెస్ పార్టీ పైన మరిన్ని ఆశలు చిగురించి ముందుకు పోయే విధంగా కార్మికులు సంబరాలు చేసుకున్నారు గత%శీ%లో ఎలక్షన్లలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ గారు ఎప్పుడు చెబుతూనే ఉంటారు సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు నేను గెలిచినంక సరియైన న్యాయం చేస్తా వారిని గుర్తించి వారికి ప్రభుత్వంతో మేము ప్రతి ఒక్క హక్కును కల్పించే విధంగా ముందుకు పోదామని చెప్పిన విధంగా ఈరోజు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారికి మరియు %వీూ% గడ్డం వంశీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు అదే కాకుండా ప్రియతమా ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క గారు కూడా ప్రతిసారి సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలి వారిని ఆదుకోవాలి అని చెప్పి విధంగా కార్మికుల సమస్యలు తెలిసిన నాయకుడు గతలో చేసిన పాదయాత్ర కార్మికుల కష్టాలు చూసి కార్మికులకు బాధలు తెలుసుకొని ఈరోజు అమలు చేయించే విషయంలో ముందడుగు వేశాడు మాటకు కట్టుబడి వేనుకడుగు వెయ్యని నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు అలాగే మంత్రిని ముద్దుబిడ్డ ఐటీ శాఖ మంత్రివర్యులు దుదిల్లా శ్రీధర్ బాబు గారు ప్రధానంగా కాంట్రాక్టు కార్మికుల సమస్య పైన చొరవ తీసుకొని అమలు చేయించడం కార్మికుల్లో ఉంటూ కార్మికుల కష్టాన్ని చేస్తున్నాము కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాట ఇచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకున్న ఘనత దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి దక్కింది. అలాగే మినిమం వెజ్ బోర్డు చేర్మెన్ జానకప్రసాద్ గారికి కూడా కాంట్రాక్టు కార్మికుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ గారు తెలిపారు ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ పిల్లి సదానందం,-2 అధ్యక్షులు కమటం సందీప్, కాంగ్రెస్ నాయకులు ఉల్లాంగుల రమేష్, పాషా, కాంట్రాక్టు కార్మికులు సదానందం, ముస్కె సంపత్, లక్ష్మి నారాయణ, మొగిలి -2 పోతన కాలనీ ఓరుగంటి మహేందర్, రామగిరి శ్రీనివాస్, కొమురయ్య, ఎంకన్న, రాజేశం, సత్యనారాయణ, ఎల్లక్క, ప్రమీల, సులోచన, యశోద, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం ఇది పేదల ప్రభుత్వం

### యారవ శ్రీనివాసులు
### ఓరుగంటి సుబ్బమ్మ



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం వందరోజుల పరిపాలన ఆదర్శవంతంగా, అభివృద్ధి పథంలో కొనసాగిందని కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు,



మహిళా నాయకురాలు ఓరుగంటి సుబ్బమ్మ అన్నారు. శనివారం పామూరు మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులతో కలిసి వారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్నం రమణయ్య పలువురు టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ తోనే సాధ్యం

### కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్ బాబు



గోదావరిఖని (శుభోదయం న్యూస్ ):రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ తాను ఎంఎల్ఏ గా ఎన్నికైన రోజు నుండే తనను రామగుండం నియోజకవర్గం ప్రజలు భారీ మెజారిటీతో గెలించినందుకు చిత్త శుద్ధితో కృషి చేస్తున్నారు అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు అన్నారు.నిన్న ఈ ప్రాంతం అభివృధి సాధించాలి ఈ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలిఅని పట్టు బట్టి . నిన్న సింగరేణి సంస్థ 500 మెగావాట్ల పంపూడ్ స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణం జెన్కో ఆధ్వర్యంలో 1ఐ800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు సింగరేణి సంస్థ లాభాల లో సింగరేణి ఉద్యోగులకు లాభాల బోనస్ లభిస్తూ ఉంటుంది ఈ సారి కాంట్రాక్ట్ కార్మికులకూ 5000 వేల రూపాయలు బోనస్ ప్రకటించడం సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు రాజ్ ఠాకూర్ చేసిన కృషి ఫలించింది నిన్న క్యాబినెట్ మీటింగ్ లో రాష్ట్రం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ఇతర మంత్రులు ప్రభుత్వ పెద్దల సమక్షంలో సింగరేణి సంస్థ ప్రకటించడం ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని ఇది పని చేసే ప్రభుత్వం అని ప్రజాపాలన అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారీ లక్షన్ బాబు అన్నారు ఈసందర్భంగా రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కి మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రవాణా శాఖ అధికారి తనిఖీలు ఆంధ్ర టాక్స్ కట్టని బస్ సీజ్




స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్ ):శనివారం ఉదయము 10.00 గంటల నుండి నిర్వహించిన సాధారణ తనిఖీలలో భాగంగా నాగాలాండ్ రాష్ట్రం కోహిమా కు చెందిన ట్రావెల్స్ బస్ హైదరాబాదు నుండి పులివెందుల కు వెళ్తుండగా అమకతాడు టోల్ ప్లాజా వద్ద తనికి చేయడంతో రాష్ట్రానికి కట్టవలసిన రోడ్ టాక్స్ కట్టకుండా తిరుగుతున్నట్టు గుర్తించి రూ,, 4,56,500/- జరిమానా విధించి వాహనం సీజ్ చేసి డోన్ ఆర్టీసీ డిపో కు తరలించడం జరిగిందని డోన్ మోటార్ వాహనములు తనికి అధికారి టీ క్రాంతి కుమార్ తెలిపారు.

## మండల కేంద్రంలో పి ఆర్ టి యు సర్వ సభ్య సమావేశం.....

### మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి.



దోమ, (శుభోదయం న్యూస్ ):దోమ మండల పి ఆర్ టి యు సర్వ సభ్య సమావేశం లో పాల్గొన్న దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి సమావేశం ప్రారంభం లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం కార్యక్రమంలో రాజిరెడ్డి ని శాలువా పూల మాల మేమొంటో తో సన్మానిస్తున్న నూతన పి ఆర్ టి యు మండల కార్యవర్గం..

## స్వరాష్ట్రం కోసం పరితపించిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు:(శుభోదయం న్యూస్ ):కొండా లక్ష్మణ్ బాపూజీ గారి వర్ధంతి సందర్భంగా చిట్కుల్ ఎన్ఎమ్ఆర్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన మెదక్ పార్లమెంట్




కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్,ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు స్వాతంత్ర సమరయోధులు మరియు గొప్ప తెలంగాణ వాది, నిబద్ధత ఉన్న నాయకులు అని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధును కలిసిన మహిళా కమిషన్ సభ్యురాలి గా రేవంత్ రెడ్డి గారిచే ప్రకటించబడిన చాకలి శ్వేత



పటాన్చెరు:(శుభోదయం న్యూస్ ):తెలంగాణ ఉక్కు మహిళ చాకలి ఐలమ్మ మునిమనమరాలు మహిళా కమిషన్ సభ్యురాలుగా ప్రకటించబడిన శ్వేత మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజును చిట్కుల్ లో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.మూడు సంవత్సరాల క్రితం చిట్కుల్ గ్రామంలో రాష్ట్రంలోనె అతిపెద్ద చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించి చాకలి ఐలమ్మ వారసత్వాన్ని భావితరాలకు తెలిసేలా చేసిన నాయకుడు నీలం మధు అని ఆమె స్పష్టం చేశారు. ఆ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తాను ముఖ్యఅతిథిగా హాజరై వేలాది జనం సమక్షంలో విగ్రహాన్ని తన కూతురి చేతుల మీదుగా ప్రారంభించడం తన జీవితంలో మర్చిపోలేని ఘటనని తెలిపారు. మొదటగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించి చాకలి ఐలమ్మ కుటుంబ వారసురాలిగా తనకు గుర్తింపుని ఇచ్చారని కొనియాడారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూప్రజా



ప్రభుత్వంలో కోటి మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరు పెట్టడంతోపాటు ఆమె మునిమనుమరాలు శ్వేతకి మహిళా కమిషన్ సభ్యురాలుగా అవకాశం ఇవ్వడం పట్ల నీలం మధు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో మహనీయుల కుటుంబీకులను భాగస్వామ్యం చేయడం మంచి పరిణామం అన్నారు, తెలంగాణ ఉద్యమకారులకు మహనీయుల కుటుంబాలను గుర్తిస్తూ పదవుల్లో పెద్దపీట వేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్,చాకలి వెంకటేశ్, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,వి నారాయణరెడ్డి, వెంకటేశ్,మురళీ,ఆంజనేయులు, చాకలి సత్యా నారాయణ,చాకలి కృష్ణ,చాకలి నర్సింలు,చాకలి సురేష్, రజక సంఘం సభ్యులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు, తొలి,మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



పటాన్చెరు: (శుభోదయం న్యూస్)సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని బస్టాండ్ ప్రాంగణంలో గల ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన



నివాళులు అర్పించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వంగరి అశోక్, కంకర సీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లకత్వ గ్రామ శివారులో కంకర క్రషర్లను క్వారీలను తొలగించి అనుమతులను రద్దు చేయాలి

### తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ని కలిసిన రాళ్లకత్వ గ్రామ ప్రజలు

### జిన్నారం మండలం తాసిల్దార్ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంపై ఫిర్యాదు చేసిన రాళ్లకత్వ గ్రామస్తులు



పటాన్చెరు: (శుభోదయం న్యూస్)సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామ శివారులో సర్వేనెంబర్ 286లో రైతులకు ఇచ్చినటువంటి అసైన్డ్ భూముల్లో నూతనంగా కంకర క్వారీ క్రషర్ల పనులు కొనసాగుతుండడంతో గ్రామ ప్రజలు హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసంలో కలిసి కంకర క్వారీ క్రషర్స్ ద్వారా ప్రమాదకర సమస్యలను, గ్రామ సమస్యలను వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కంకర క్వారీ క్రషర్స్ అనుమతులను రద్దుచేసి క్రషర్స్ ను తొలగించి పలు గ్రామాలకు న్యాయం చేయాలని తెలియజేయడం జరిగింది గతంలో ప్రజా అభిప్రాయ సేకరణలో పూర్తిగా వ్యతిరేకించినప్పటికీ క్రషర్ యజమానులు చట్ట విరుద్ధంగా నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా రైతులకు ఇచ్చినటువంటి అసైన్డ్ భూముల్లో లైసెన్సులు పొంది చుట్టుపక్కల గ్రామాల రైతులను పంట పొలాలను చెరువుకుంటలను పాడి పంటల కు తీవ్రమైన నష్టం



చేసే పనిలో ఉన్నారని ప్రజల ఆరోగ్యాల పైన తీవ్ర నష్టం జరుగుతుందని వివరించి దయచేసి తక్షణమే నిర్మాణ పనులు పూర్తిగా తొలగించాలని ఇచ్చినా అనుమతులను ప్రభుత్వం ద్వారారద్దుపరిచి చుట్టుపక్కల గ్రామాల పంట పొలాలను చెరువుకుంటలను ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని మా గ్రామాలను కాపాడాలని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాళ్లకత్వ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ భవాని కూచిపూడి అకాడమీ శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న

పటాన్చెరు డి.ఎస్.పి. పి రవీందర్ రెడ్డిడా.

కళా అశోక్ నక్కడా. లాస్య అశోక్ నక్క భవాని రవికుమార్



పటాన్చెరు (శుభోదయం న్యూస్ ):సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు సమీపంలో బీరంగూడ మల్లికార్జున స్వామి దేవాలయం నందు భారత్ బుక్ ఆఫ్ రికార్డ్ 108 మంది చిన్నారి నృత్య ప్రదర్శన కరపత్రాన్ని పటన్చేరు. డి.ఎస్.పి పి.రవీందర్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది, శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న వరల్డ్ కూచిపూడి డాన్స్ డే పురస్కరించుకొని భారత్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం కొరకు 108 కళాకారులాచే బృందనాట్య ప్రదర్శన ఉంటుంది అన్నారు.శ్రీనారాయణ స్కూల్ బీరంగూడ కరస్పాండెంట్ సిబిఎన్ నగేష్ట్రీ భవాని కూచిపూడి నర్తనశాల వ్యవస్థాపకురాలు నాట్య మయూరి భవాని రవికుమార్ శ్రీ లంబోదర కల్చర్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు నాట్య డాక్టర్ లాస్య అశోక్ నక్క, ఆర్గనైజర్స్ రవికుమార్ డాక్టర్ కళా అశోక్ నక్క వీరి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడుతుందని,అంతర్జాతీయ కళాకారులు తమ తమ పేరును నమోదు చేసుకోవడానికి సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 9666343567అడ్మిషన్ చివరి తేదీ 31-10-2024,నిర్వహించితేద27-11-2024. అన్నారు.

## కొండా లక్ష్మణ్ బాబూజీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు



పటాన్చెరు(శుభోదయం న్యూస్ ):కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఎండిఆర్ ఫౌండేషన్ కో - ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ఆయనకు నివాళులు అర్పించారు. పటాన్ చెరు పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సాధన తొలిదశ ఉద్యమాన్ని ఆయన ముందుండి నడిపించారని గుర్తు చేశారు. మలి దశ ఉద్యమంలోనూ తన వంతు కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో వంగరి అశోక్, గూడెం మధు, విజయ్, అప్జల్, కంకర శ్రీను, రమేష్, సునీల్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీమతి దీపా దాస్ మున్షిని కలిసిన మినిమం వేజ్ బోర్డు చైర్మన్ శ్రీ జనక ప్రసాద్



రామగుండం, సెప్టెంబర్21, (శుభోదయం న్యూస్): గాంధీభవన్ హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి శ్రీమతి దీపా దాస్ మున్షిని కలిసిన తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, శ్రీ జనక్ ప్రసాద్ గారు మరియు రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎరగాని నాగన్న గౌడ్,,, ఈరోజు గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి



గారిని కలిసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనేక రంగాల కార్మికు ల సమస్యలు, వారి ప్రాధాన్యత అంశాలను, గురించి వివరించటం జరిగింది, అనంతరం వారికి సన్మానం చేసినారు, కార్యక్రమంలో,తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఈ శ్రీధర్ గారు, పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 3194 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బొందుగుల వెంకటేశ్వర్ రెడ్డి, టీజీఎస్ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రెటరీ అబ్రహం గారు,పాల్గొన్నారు.

## బాధ్యతగా బడికి పంపాలి మండల విద్యాధికారి నీలకంఠం



పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : ప్రతిరోజు తమ పిల్లలను బడికి పంపే బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని మండల విద్యాధికారి నీలకంఠం అన్నారు.శనివారం కొత్తపల్లి ఉన్నత పాఠశాల,లింగాయిపల్లి చీకోడ్ ఉన్నత పాఠశాలల్లో జరిగిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సమావేశంలో పాల్గొని మాట్లాడారు.తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలను ఇంటిదగ్గర చదువుకునేలా చూడాలని,జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు.ఈసమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేందర్ గౌడ్,ప్రధానోపాధ్యాయులు పరశురాం,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ రెడ్డి,ఉపాధ్యాయులు సోమశేఖర్,దత్తురెడ్డి ,శివ కుమార్,నాగభూషణం,వేణు,స్వర్ణ ,ప్రసాద్ రెడ్డి,తులసీరామ్,సిఅర్ పి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరాలి



పాపన్నపేట (శుభోదయం న్యూస్ ):పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీ ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ నర్సింలు మాట్లాడుతూ..విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని,సక్రమంగా హాజరుతో అధ్యాపకులు చెప్పే పాఠాలు విని లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.తల్లిదండ్రుల కష్టాన్ని వృధా చేయవద్దని కోరారు.ఇందులో భాగంగా అధ్యాపకులు శ్రీనివాస్,సతీష్, ప్రవీణ్ కుమార్,సంతోష్ ,శ్రీనివాస్,ర మేష్,సంధ్యారాణి,అరుణ,విజయ్,రాములు,వందన,రాజు,గదీష్,సిబ్బంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి నియోజకవర్గం లో బాలినేని బలం ఎంత...? వైసిపి కి నష్టం ఎంత....?



ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ):రాష్ట్ర మాజీ మంత్రి వైసీపీ సీనియర్ నాయకులు, ప్రకాశం జిల్లాలో రాజకీయ దురందుడిగా పేరుగాంచిన బాలినేని శ్రీనివాసులు రెడ్డి పలు కారణాలతో వైసీపీకి రాజీనామా చేయడం జరిగింది. తదనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ను కలిసి ఆయనతో ప్రత్యేక సమావేశమయ్యారు. అప్పటినుంచి బాలినేని జనసేనలోకి వెళ్లడం ఖాయంగా కనిపిస్తుంది. అయితే బాలినేని ప్రభావం జిల్లా వైసీపీలో ఏ స్థాయిలో ఉంటుందో ఊహించలేము అని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. అందులో భాగంగా కనిగిరి నియోజకవర్గంలో బాలినేని శ్రీనివాసులు రెడ్డికి అనుచర గణం, బంధు గణం బలంగా ఉన్న విషయం జిల్లా ప్రజలకు కనిగిరి నియోజకవర్గ ప్రజలకు తెలిసిన విషయమే. బాలినేని తోపాటు జనసేనలో చేరేందుకు పలువురు సీనియర్ నాయకులు పావులు కదుపుతున్నట్లు సమాచారం తెలుస్తుంది. పామూరు మండలం నుంచి పలువురు సీనియర్ నాయకులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం, అలాగే కనిగిరి పట్టణం నుంచి వివిధ పదవులను అనుభవించిన నాయకులు, బాలినేని వల్ల అధికారం అనుభవించిన నాయకులు జనసేనలో చేరేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. రానున్న రోజుల్లో బాలినేని ప్రభావం జిల్లా రాజకీయాల్లో స్పష్టంగా కనిపించడం ఖాయమని పలువురు సీనియర్ రాజకీయ నాయకులు అభిప్రాయపడుతున్నారు. రానున్న రోజుల్లో ప్రకాశం జిల్లాలో బాలినేని రాజకీయ చతురత ఏ విధంగా ప్రదర్శిస్తాడో చూడాలి

## అమెరికాలో చేసిన వ్యాఖ్యలపై రాహుల్ క్లారిటీ!



అమెరికా పర్యటనలో సిక్కులపై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. సిక్కులు ఢిల్లీలో నిరసనలు చేపట్టారు.బీజేపీ నేతలు తీవ్రంగా తప్పుపట్టారు. తాజాగా అమెరికాలో చేసిన వ్యాఖ్యలపై రాహుల్ స్పందించారు. తన వ్యాఖ్యలపై బీజేపీ పార్టీ అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డారు."భారతలోని సిక్కు సోదరసోదరీమణులను ఒక విషయం అడగాలని అనుకుంటున్నా. నేను మాట్లాడిన దాంట్లో ఏమైనా తప్పు ఉందా..? ప్రతి సిక్కు, ప్రతి భారతీయుడు.. తన మతాన్ని నిర్భయంగా ఆచరించే దేశం భారత్ కాకూడదా? అమెరికా పర్యటనలో సిక్కులపై నేను చేసిన వ్యాఖ్యలను బీజేపీ వక్రీకరిస్తోంది. ఎప్పటిలాగే అసత్యాలు ప్రచారం చేస్తోంది. నిజాన్ని సహించలేకే నా నోరు మూయించాలనుకుంటోంది. భిన్నత్వంలో ఏకత్వం, సమానత్వం, ప్రేమ భారత్‌లో ఉన్నాయి. దేశ విలువల విషయంలో నేను ఎల్లప్పుడూ గొంతెత్తుతాను" అని రాహుల్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.అమెరికా పర్యటనలో భారతీయ అమెరికన్లను ఉద్దేశించి రాహుల్ మాట్లాడారు. తన ముందు కూర్చొన్న వారిలో తలపాగాతో ఉన్న వ్యక్తిని ఉద్దేశిస్తూ.. సిక్కులు తలపాగాలు, కడియాలు ధరించవచ్చా, వారు గురుద్వారాకు వెళ్లగలుగుతున్నారా అనే వాటిపైనే భారత్‌లో ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. అన్ని మతాలకు ఇదే పరిస్థితి తప్పడం లేదన్నారు. దేశంలో రాజకీయాల కంటే మత స్వేచ్ఛపైనే పోరాటం కొనసాగుతోందన్నారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. బీజేపీ తీవ్రంగా తప్పు పట్టింది. భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది.

## సీఎం రేవంత్ రెడ్డితో ప్రపంచ బ్యాంక్ ప్రతినిధి బృందం భేటీ



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో రాష్ట్ర సచివాలయంలో ప్రపంచ బ్యాంక్ ప్రతినిధి బృందం (శనివారం) భేటీ అయ్యారు. ప్రపంచబ్యాంకు దక్షిణాసియా ప్రాంత ఉపాధ్యక్షుడు మార్టిన్ రైజర్ నేతృత్వంలో సీఎం రేవంత్‌రెడ్డితో వరల్డ్ బ్యాంక్ కంట్రీ ఆపరేషన్ హెడ్ పాల్ ప్రోసీ, అర్బన్ ఇన్ ఫ్రా, ప్రాజెక్ట్ లీడ్ నటాలియా కే, డిజిటల్ డెవలప్‌మెంట్ సీనియర్ స్పెషలిస్ట్ మహిమాపత్ రే సమావేశం అయ్యారు.గత నెలలోవాషింగ్టన్‌లో ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.తదుపరి చర్చల కొనసాగింపు కోసం ఈ రోజు సీఎం రేవంత్‌తో వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు మరోమారు సమావేశమయ్యారు. విద్యా, వైద్య, సాగు నీటి రంగాలు, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు. తాము ప్రాధాన్యంగా తీసుకుంటున్న ప్రాజెక్టులకు ఆర్థిక సహకారాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలు భేష్ అంటూ ప్రపంచ బ్యాంక్ ప్రతినిధి బృందం ప్రశంసించారు.కార్మిక, ఉపాధి శాఖ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షకార్మిక, ఉపాధి శాఖ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సచివాలయంలో ఇవాళ(శనివారం) సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్న నేపథ్యంలో సిబ్బంది కొరత లేకుండా చూడాలని సూచించారు. ప్రస్తుత ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా సిలబస్‌ను అప్ గ్రేడ్ చేయాలని సీఎం రేవంత్ సూచించారు. సిలబస్ మార్పుకు కమిటీని నియమించి నిపుణుల సలహాలు, సూచనలు స్వీకరించాలని ఆదేశించారు.అవసరమైతే స్కిల్ యూనివర్సిటీ సహకారం తీసుకోవాలని సీఎం సూచించారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో కొత్త ఏటీసీలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. ఐటీఐలు లేని అసెంబ్లీ నియోజకవర్గాలను గుర్తించి రిపోర్ట్ సమర్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 100 నియోజకవర్గాల్లో ఐటీఐ/ఏటీసీలు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వృత్తి నైపుణ్యం అందించే ఐటీఐ/ఏటీసీ, పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చేలా విధి విధానాలు రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## సీఎం చంద్రబాబు చేతికి నివేదిక ఇచ్చేసిన టీటీడీ ఈఓ, తరువాత ?



తిరుమల లడ్డుల తయారీ కోసం కల్తీ నెయ్యి కల్తీ పదార్థాలు వాడకం అంశంపై దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై టీటీడీ అధికారులతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా చాలా సీరియస్ గా తీసుకుంది.తిరుమల లడ్డుల తయారీలో కల్తీ పదార్థాల వాడకం అంశంపై టీటీడీ ఈవో శ్యామలరావు ఓ నివేదిక తయారుచేసి శనివారం రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సమర్పించారు.తిరుమల లడ్డాల విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు, అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. టీటీడీ ఈవో శ్యామలరావు ఇచ్చిన ప్రాథమిక నివేదిక అంశంపై సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు అధికారులు చర్చించారు. ఈ విషయానికి సంబంధించి మరింత సమాచారాన్ని టీటీడీ అధికారులు ఆదివారం పూర్తి నివేదికను సీఎం చంద్రబాబు నాయుడు సమర్పిస్తారని సమాచారం.శ్రీవారి ఆలయం సంప్రోక్షణ విషయంలో వచ్చిన సూచనలను టీటీడీ ఈవో శ్యామలరావు శనివారం ఇచ్చిన వేదికలో సీఎం చంద్రబాబు నాయుడుకు వివరించారు. శనివారం తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో టీటీడీ ఈవో శ్యామలరావు, అగమ సలహాదారులు, తిరుమల అర్చకులు, టీటీడీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వివిద అంశాలపై చర్చించిన విషయం తెలిసిందే.ఆదివారం మరోసారి విస్తృత సంప్రదింపుల తర్వాత సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని, తిరుమల పవిత్రతను కాపాడే విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని టీటీడీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.తిరుమల లడ్డులు తయారు చేయడానికి కల్తీ నెయ్యి ఉపయోగించారని వెలుగు చూడడంతో సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి టీటీడీ చైర్మన్లు, టీటీడీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే కల్తీ నెయ్యితో శ్రీవారి లడ్డులు తయారు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కల్తీ నెయ్యితో లడ్డులు తయారు చేయడంతో శ్రీవారి భక్తులు మండిపడుతున్నారు. ఎంతో పవిత్రమైన శ్రీవారి లడ్డూలు తయారీ కోసం పంది కొవ్వు, గొడ్డు కొవ్వు, చేప నూనె ఉపయోగించారని వెలుగు చూడటంతో కోట్లాదిమంది శ్రీవారి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.